# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ








తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :540 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 మంగళవారం 26 నవంబర్ 2024

Digital Edition


## జాతీయ స్థాయిలో పవన్‌కి కీలక పదవి?




ప్రజా గొంతుక డెస్క్ దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో తెలుగు ఓటర్లు గణనీయంగా కనిపిస్తారు. ముఖ్యంగా దక్షిణాదిన వివిధ రాష్ట్రాల్లోని పలు సెగ్మెంట్లలో ప్రభావితం చేసే స్థాయిలో ఉన్నారు.అటు చూస్తే తెలుగురాష్ట్రాల్లో విపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న పవన్‌కళ్యాణ్‌కి బాషారహితంగా అభిమానులకు కొదవలేదు. ఆ క్రమంలో బీజేపీ జనసేన అధ్యక్షుడ్ని తన ట్రంప్ కార్డుగా మార్చుకుంటుందా? సనాతన ధర్మ సూత్రాలతో దేశవ్యాప్తంగా ఫోకస్ అవుతున్న జనసేనాని ఎన్డీఏ కూటమికి స్టార్ క్యాంపెయిన్ కానున్నారా? మొన్న తెలంగాణ నిన్న ఆంధ్ర ప్రదేశ్‌లో పవర్ చూపించి.. మహారాష్ట్ర ప్రచారంలో సత్తా చాటుకున్న ఏపీ డిప్యూటీ సీఎం నెక్ట్స్ టార్గెట్ ఏంటి?మహారాష్ట్ర ఎన్నికల్లో బిజెపి సారథ్యంలోని మహాయుతి- ఎన్డీఏ కూటమి అఖండ విజయం సాధించింది. ఈ విజయంలో జనసేనాని, ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పాత్రను తప్పకుండా ఒప్పుకోవాల్సిందే. పవన్ ప్రచారం చేసిన షోలాపూర్, పూణే, లాతూర్, బల్లార్ పూర్, కసబపేట్, డేగులూర్, భోకర్ లాంటి చోట్ల అధిక స్థానంలో బిజెపి కూటమి గెలుపొందింది. ముఖ్యంగా పవన్ కళ్యాణ్ ప్రచారం చేసిన నియోజకవర్గాల్లో అద్భుతమైన రెస్పాన్స్ లభించింది. ఆయా ప్రాంతాల్లో పవన్ సభలకు ప్రజలు స్వచ్ఛంధంగా పోటెత్తారు. మరాటా గడ్డపై తెలుగు ప్రజల సంఖ్య ఎక్కువగా ఉన్నచోట్ల పవన్ ఇమేజ్ ఏంతో మహా ఫలితాలతో వెల్లడైంది.తమిళనాడు తో పాటు దక్షిణాది రాష్ట్రాల్లో బిజెపి పాగా వేసేందుకు పవన్ కళ్యాణ్‌ని సనాతన ధర్మం పేరుతో వినియోగించుకోబోతుందంటున్నారు.. దక్షిణాదిలో ఐదు రాష్ట్రాలు ఉండగా ఒక ఏపీలో మాత్రమే బిజెపి కూటమి అధికారంలో ఉంది.. మహారాష్ట్రలో సాధించిన విజయంతో మిగిలిన చోట్ల పాగా వేసేందుకు పవన్ కళ్యాణ్ అనే ఆయుధాన్ని వినియోగించబోతోందంట.. మొత్తమ్మీద పవన్‌కళ్యాణ్ నేషనల్ లీడర్‌గా ఫోకస్ అవుతుండటంతో జనసైనికులు సంబరాలు చేసుకుంటున్నారు.



## త్వరలో రేషన్ కార్డులు అందజేస్తాం

ప్రజా గొంతుక డెస్క్ కాళేశ్వరం నీటి చుక్క వాడకుండానే ఎల్లంపల్లి నుంచి నీరు పొదుపుగా వాడుకొని పెద్ద ఎత్తున వరి పంట పండించామని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు.డిఫాల్ట్ రైస్ మిల్లర్లు ఉంటే ఇప్పటికైనా క్లియర్ చేయాలని ఆయన సూచించారు. సన్న వడ్లకు బోనస్ రాకుంటే ప్రతిపక్ష నాయకులు మా దృష్టి కి తీసుకురావాలి.. రాని వారికి డబల్ ఇస్తామని ఆయన పేర్కొన్నారు. అసెంబ్లీలో రైతు భరోసా పై చర్చించి తప్పకుండా ఇస్తామని ఆయన తెలిపారు. మహారాష్ట్ర లో జాతీయ పార్టీగా ప్రకటించిన బీఆర్ఎస్ అక్కడ ఒక సీట్ కి కూడా పోటీ చేయలేదు..గెలువలేదని, మహారాష్ట్రలో బీజేపీ గెలిస్తే సంతోషపడుతున్నారా.. కాంగ్రెస్ ఓడిపోయినందుకు సంతోషపడుతున్నారా బీఆర్ఎస్ నాయకులు చెప్పాలన్నారు. బీజేపీ బీఆర్ఎస్ ఒకటే అని, గల్లీలో కుస్తీ ఢిల్లీలో దోస్తీ చేస్తోందన్నారు పొన్నం ప్రభాకర్. బీజేపీ కి బీఆర్ఎస్ బీ టీం అని ఆయన విమర్శించారు. బస్‌లలో అల్లం, ఎల్లిపాయలు పొట్టుతీస్తూ, పని లేకుండా తిరుగుతున్నారని మహిళల్ని అవమానించింది బీఆర్ఎస్ పార్టీ అని ఆయన మండిపడ్డారు. త్వరలో రేషన్ కార్డులు అందజేస్తామని ఆయన స్పష్టం చేశారు. వేములవాడ లో పెద్ద అన్నదాన సత్రం చేపట్టామని, అవాస్తవాలు ప్రచారం చేయద్దన్నారు మంత్రి పొన్నం ప్రభాకర్. ప్రభుత్వాన్ని బద్నాం చేయడానికి మొదటి రెండు నెలలు కరెంటు తెలువకుండా కట్ చేశారు.. అధికారులను సస్పెండ్ చేసి నట్లు టైట్ చేస్తే సెట్ అయ్యారన్నారు.

## జగన్ డీల్ ను ఎందుకు రద్దు చేయట్లేదు ?





ప్రజా గొంతుక డెస్క్ ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు నుంచే అందులో పార్టీలకు మద్దతుగా వ్యవహరిస్తున్న పీసీసీ ఛీఫ్ షర్మిల.. తాజాగా రూటు మార్చారు. కూటమి ఇచ్చిన ఎన్నికల హామీలతో మొదలుపెట్టి ఒక్కో అంశంలో ప్రభుత్వాన్ని టార్గెట్ చేస్తున్న షర్మిల..సీఎం చంద్రబాబుకు మరో అంశంపై లేఖ రాశారు. ఇందులో జగన్ చేసుకున్న సౌర విద్యుత్ ఒప్పందం రద్దు చేసుకోవాలని డిమాండ్ చేశారు.అదానీతో జగన్ మోహన్ రెడ్డి చేసుకున్న విద్యుత్ కొనుగోళ్ల ఒప్పందం తక్షణం రద్దు చేయాలని లేఖలో చంద్రబాబును షర్మిల కోరారు. అక్రమ డీల్ తో 25 ఏళ్ల పాటు ఆంధ్ర రాష్ట్ర ప్రజలపై పడే భారం రూ.1.50 లక్షల కోట్లు కాబట్టి వెంటనే ఈ డీల్ రద్దు చేయాలని షర్మిల డిమాండ్ చేశారు. విద్యుత్ కొనుగోళ్ల ఒప్పందంలో గౌతమ్ అదానీ నుంచి రూ.1750 కోట్ల ముడుపులు అందుకున్న జగన్ పై ప్రభుత్వం సీబీఐ లేదా సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని కూడా కోరారు.జగన్-అదానీ ఒప్పందం మీద మన దేశం,రాష్ట్రం పరువు తీసేలా అంతర్జాతీయ మార్కెట్ లో చర్చల మీద చర్చలు జరుగుతున్నా మీ కూటమి ప్రభుత్వానికి చీమ కుట్టినట్లైనా లేదన్నారు. ముడుపుల అంశంలో కనీసం నోరువిప్పడం లేదన్నారు. అంటే అదానీ మీకు కూడా ఆఫర్లు పెట్టారా అనే అనుమానాలు కలుగుతున్నాయన్నారు. ఇప్పటికే అమరావతి ఇన్నర్ రింగ్ ప్రాజెక్ట్ తో పాటూ,రోప్ వే నిర్మాణం,బీచ్ శాండ్ ఉత్పత్తుల ప్రాజెక్టులు,కొత్తగా సోలార్,హైడ్రో పవర్ ప్రాజెక్టులు అదానీ కి కట్టబెట్టేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోందన్నారు. అమెరికా దర్యాప్తు సంస్థల ద్వారా అసలు విషయం బయటపడ్డాక మళ్లీ మీరు కూడా ఆ కంపెనీతోనే ముందుకు వెళతారా లేక రాష్ట్రంలో అదానీ గ్రూప్స్ ను బ్లాక్ లిస్ట్ లో పెడతారా తేల్చుకోవాలన్నారు.

## ఇది రాసిపెట్టుకోండి..

ప్రజా గొంతుక డెస్క్ బీసీ ఉద్యమం కీలక దశకు వచ్చిందని మాజీ రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య అన్నారువిద్యా, ఉద్యోగం, అధికారంలో వాటా కోసం పోరాడిన మనం ఇప్పుడు రాజ్యాధికారం కోసం పోరాటం చేస్తున్నామని ఇక ఉద్యమ పంథాను మార్చాల్సిన అవసరం ఉందన్నారు. దీని కోసం రాంత్రిబవళ్లు మేధావులతో చర్చలు జరుపుతున్నామన్నారు. సోమవారం హైదరాబాద్ రవీంద్ర భారతిలో జరిగిన బీసీ సమరభేరీ సమావేశంలో మాట్లాడిన ఆయన.. ఇన్నాళ్లు మనం ఏ పోరాటం చేసినా బడుగుల ఆత్మగౌరవంతో ఒక ఎజెండాతోనే పని చేశామన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో బీసీ భావం పెరిగిపోయిందన్నారు. 75 ఏళ్ల స్వతంత్ర భారత దేశంలో ఈ ప్రభుత్వాలు బీసీలను అభివృద్ధి వైపు తీసుకువెళ్లలేకపోయాని పేదవారిని మరింత పేదలుగా మార్చాయని ధ్వజమెత్తారు.బీసీ వాదం ఎత్తుకున్నందుకే వీ.హనుమంతరావుకు కేంద్ర మంత్రి పదవి, సీఎం పోస్టు రాలేదన్నారు. ప్రజలు ఉద్యమాలు చేసేందుకు సిద్ధంగా ఉన్నారని నాయకులందరూ బీసీ ఉద్యమాన్ని బలోపేతం చేస్తే ఉద్యమ పంథానే మార్చేందుకు తామంతా సిద్ధంగా ఉన్నామన్నారు. చట్టసభల్లో రిజర్వేషన్లు సాధ్యం అవుతుందా అని సందేహించవచ్చని కానీ తప్పనిసరిగా ఈ రిజర్వేషన్లు సాధించుకుంటామన్నారు. ఇది తప్పనిసరిగా జరుగుతుందని ఇది రాసిపెట్టుకోండన్నారు. లోకల్ బాడీ రిజర్వేషన్లు సాధ్యం కాదని గతంలో చెప్పారని కానీ ప్రభుత్వాలను ఒప్పించి 34 శాతం రిజర్వేషన్లు సాధించుకున్నామని గుర్తు చేశారు. మన ఉద్యమంలో న్యాయం ఉందని చెప్పారు. నాయకుల మద్దతుతోనే తాను ఈ ఉద్యమాన్ని ముందుకు నడిపించానని నాయకులకు పేరు రాకపోయినా ఉద్యమంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.



## మేం కేసీఆర్ తయారు చేసిన దళం..



ప్రజా గొంతుక డెస్క్ కేసీఆర్ ఉన్నప్పుడు రైతుబంధు, రైతు బీమా, 24 గంటలు కరెంట్ టైమ్ వస్తుండే అని కేటీఆర్ తెలిపారు. అదే రేవంత్ రెడ్డి వచ్చాక రైతుబంధు ఎగ్గొట్టిండని.. పింఛన్ పెంచలేదని.. బోనస్ బోగస్ అయ్యిందని తెలిపారు. ఆడబిడ్డలకు మహాలక్ష్మి స్కీం రాలేదని అన్నారు. . గిరిజన, దళిత, పేద రైతులకు మద్దతుగా మహబూబాబాద్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం నాడు నిర్వహించిన మహాధర్నాలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. మహారాష్ట్రకు పోయి కూడా ఆడబిడ్డలను మోసం చేసే ప్రయత్నం చేస్తే అక్కడి ఆడబిడ్డలు బుద్ధి చెప్పారని తెలిపారు. వీడు పచ్చి లంగా, తెలంగాణలో ఆడబిడ్డలను మోసం చేశాడని చైతన్యం ప్రదర్శించి తన్ని తన్ని తరిమేశారని పేర్కొన్నారు.ఇక్కడ వస్తుంటే కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రాళ్లతో కొడతమని అంటున్నారని కేటీఆర్ తెలిపారు. నేను డీజీపీ, ఎస్పీ గారిని అడుగుతున్నా.. రాళ్లతో కొడతామంటే పోలీసులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. కేసులు మా మీద మాత్రమే పెడుతారా? కాంగ్రెస్ ఎమ్మెల్యేల మీద కేసులు ఉండవా? అని నిలదీశారు. మా గిరిజన రైతుల కోసం కదులుతూ మానుకోటలో ధర్నా చేస్తామంటే%ొ%లగచర్లలో జరిగిన సంఘటనకు మానుకోటలో ధర్నా ఎందుకు అని డీజీపీ ప్రశ్నించారని తెలిపారు. కొడంగల్ రైతుల కోసం ఒక్క మానుకోటలోనే కాదు రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో ఎక్కడెక్కడ దళితులు, బీసీలు, గిరిజనులు ఉన్నారో అక్కడ ధర్నా చేస్తామని స్పష్టం చేశారు. సన్నకారు, బక్క చిక్కిన రైతులతో పెట్టుకున్న ఈ రేవంత్ రెడ్డికి తప్పకుండా బుద్ధి చెప్పే సమయం వస్తుందని కేటీఆర్ స్పష్టం చేశారు. .రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కూకటి వేళ్లతో పెకిలించే దాకా వదిలిపెట్టమని చెప్పారు

# ఏడాదిలోనే అన్ని వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం.

డిసెంబర్ 1 నుంచి 9 వరకు ప్రజాపాలన విజయోత్సవాలుప్రతీ ఇంటికి సంక్షేమ పథకాలు చేరుతున్నాయి: కె.ఎల్.ఆర్ కార్మిక, కర్షక ప్రభుత్వం ఇదీ ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 25 చిక్కిరి శ్రీకాంత్



కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేస్తూ... ఈనెల 29న దీక్షాదివాస్ జరుపుతామని మాజీమంత్రి కేటీఆర్ అనటం హాస్యాస్పదం అన్నారు కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన సోనియమ్మకు బీఆర్ఎస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపాలని సూచించారు.నాటి కేంద్రంలోని యూపీఏ ప్రభుత్వం, అధినేత సోనియా గాంధీ చొరువతోనే ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు సాధ్యమైందని లక్ష్మారెడ్డి అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కాబోతున్నందున్న రాష్ట్రమంతా డిసెంబర్ 1 నుంచి 9 వరకు ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహిస్తామని కె.ఎల్.ఆర్ తెలిపారు. గత ఏ ప్రభుత్వం అమలు చేయలేని రూ.2లక్షల రుణాలు మాఫీ, ఆడపడుచులకు రూ.500 సిలెండర్, ఉచిత బస్సు ప్రయాణం, వరికి రూ.500 బోనస్, ఉచిత విద్యుత్ రాయితీ (200యూనిట్లు) లతోపాటు సంక్షేమ పథకాల అమలుకు శ్రీకారం చుట్టామని కె.ఎల్.ఆర్ తెలిపారు.ప్రభుత్వ హాస్టల్ విద్యార్థులకు సన్నబియ్యంతో అన్నం పెట్టాలని సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ నిర్ణయం తీసుకోవటం సంతోషమన్నారు కిచ్చెన్న. అభివృద్ధి, సంక్షేమంతోపాటు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని కేఎల్ఆర్ తెలిపారు.డిసెంబర్ 9న కాంగ్రెస్ అగ్రనేతలతో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణను సచివాలయంలో చేసేందుకు సీఎం రేవంత్ ప్రభుత్వం కసరత్తు చేస్తోందన్నారు. వీధివీధినా ఏడాది ప్రజాపాలనను ఇంటింటికి తీసుకుపోవాలని కాంగ్రెస్ సైనికులను కేఎల్ఆర్ కోరారు.

# శబరిమలకు 3వ మహాపాదయాత్ర విజయవంతంగా పూర్తి చేసిన గణేష్ గురు స్వామి

ప్రజా గొంతుక / రంగారెడ్డి జిల్లా బ్యూరో



రాజేంద్రనగర్ నియోజకవర్గం, శంషాబాద్ మున్సిపాలిటీకి చెందిన బహుదూర్ అలీ మొక్త ప్రాంత నివాసి కుడల గణేష్ గురు స్వామి తన మూడవ మహాపాదయాత్ర విజయవంతంగా పూర్తి చేసి శంషాబాద్‌కు చేరుకున్నారు. క్రీ.శే. శ్రీ శ్రీ బాబు గురు స్వామి ఆశీస్సులతో 19 సంవత్సరాలుగా మాలధారణ కొనసాగిస్తూ, ప్రతి సంవత్సరం అల్లం శ్రీనివాస్ రెడ్డి గురు స్వామి ఆధ్వర్యంలో జై శ్రీరామ్ మహాపాదయాత్రను నిర్వహిస్తున్నారు.ఈసారి గణేష్ గురు స్వామితో పాటు వీరేందర్ రెడ్డి గురు స్వామి తన నాల్గవ, బండారి శివకుమార్ గురు స్వామి, నాలుగవ మహాపాదయాత్ర విజయవంతంగా పూర్తి చేశారు. శబరిమల అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ఈ మహాయాత్ర విజయవంతమవడంతో, గణేష్ గురు స్వామిని అయ్యప్ప భక్తులు, కుటుంబ సభ్యులు ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా గణేష్ గురు స్వామి మాట్లాడుతూ, “క్రీ.శే. శ్రీ శ్రీ బాబు గురు స్వామి, అల్లం శ్రీనివాస్ రెడ్డి గురు స్వామి ఆశీస్సులతో, శ్రీ హరిహరసుత అయ్యప్ప స్వామి దివ్య అనుగ్రహంతో మూడు సార్లు మహాపాదయాత్ర విజయవంతంగా పూర్తి చేయడం నాకు అత్యంత ఆనందాన్నిచ్చింది. శబరిమల పాదయాత్ర ప్రతి భక్తుడికి విశేషమైన ఆధ్యాత్మిక అనుభూతిని అందిస్తుంది” అని తెలిపారు.శబరిమల మహాయాత్ర భక్తుల నిబద్ధత, సమర్పణ భావాలను ప్రతిబింబిస్తూనే, వారి జీవితాల్లో ఆధ్యాత్మిక ప్రగతికి మార్గదర్శకంగా నిలుస్తోంది.

# ఏరీస్ కంపెనీ ఆధ్వర్యంలో రైతు అవగాహన సదస్సు

వరి సాగులో సమగ్ర పోషక యాజమాన్య పద్ధతులు పాటించాలిఉమ్మడి నల్గొండ జిల్లా ఏరీస్ అధికారి బండ్లమూడి నాగేశ్వరరావు వలిగొండ నవంబర్ 25 ప్రజా గొంతుక ప్రతినిధి





వరి పంట పండించే రైతులందరూవరి సాగులో సమగ్ర పోషక యాజమాన్య పద్ధతులు కచ్చితంగా పాటించాలని ఉమ్మడి నల్గొండ జిల్లా ఏరీస్ ఆగ్రో లిమిటెడ్ అధికారి బండ్లమూడి నాగేశ్వరరావు అన్నారు.. సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని లోతుకుంట ఓ ఫంక్షన్ హాల్ లో.వరి పంట రైతు అవగాహన సదస్సు కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు.. ఈ సందర్భంగా ఉమ్మడి నల్గొండ జిల్లా ఏరీస్ ఆగ్రో లిమిటెడ్ అధికారి బండ్లమూడి నాగేశ్వరరావు మాట్లాడుతూ.. వరి సాగు చేసే రైతులందరూ కచ్చితంగా సమగ్ర పోషక యజమాన్య పద్ధతులను పాటించి తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడులు పొందాలని సూచించారు.. ముఖ్యంగా వరి సాగులో రైతులు ఎదుర్కొంటున్న సూక్ష్మ దాతులోపాలు అనగా, జింక్, ఐరన్, మాంగనీస్, కాపర్, బోరాన్, మెగ్నీషియం, పొటాషియం, సల్ఫర్ మొదలగు సూక్ష్మ దాతులోపాలను ఎలా ఎదుర్కోవాలో ఆ సమయంలో పంటలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వారికి అనుకూలంగా సూచనలను తెలియపరచడం జరిగింది. ఏ సమయంలో ఎలాంటి ఎరువులను వరి పంటపై పిచికారి చేయాలో వాటి వివరాలను ఈ రైతు సదస్సు కార్యక్రమంలో రైతులకు అర్థమయ్యే రీతిలో అనుభవిజ్ఞులైన ఎరిస్ లిమిటెడ్ ఆగ్రో లిమిటెడ్ ప్రతినిధులచే కలిసి వరి సాగు రైతుల సందేహాలను మరియు వారు తీసుకోవలసినటువంటి ముఖ్యమైన జాగ్రత్తలను రైతులకు తెలియపరచడం జరిగింది. ఈ వరి పంట రైతు అవగాహన సదస్సుకు వలిగొండ మండలం పరిధిలోని పలు గ్రామాల నుండి 400 మందికి పైగా వరి సాగు చేసే రైతన్నలు తరలి రావడంతో ఈ కార్యక్రమాన్ని ఎంతో విజయవంతంగా పూర్తి చేసుకున్నామని రైతు సోదరులందరికీ ఈ సందర్భంగా ఏరీస్ ఆగ్రో లిమిటెడ్ కంపెనీ ప్రతినిధులు అందరూ కృతజ్ఞతలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో ఏరీస్ ఆగ్రో లిమిటెడ్ కంపెనీ నల్గొండ జిల్లా టెక్నికల్ ఆఫీసర్ వి.నవీన్ రెడ్డి, సూర్యాపేట జిల్లా అధికారి మోదిని నాగేశ్వరరావు, సూర్యాపేట ఎక్స్టెన్షన్ ఆఫీసర్ గుండెకారి శ్రీనివాస్, నల్గొండ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ కుకునూరు సంతోష్ రెడ్డి, చిట్యాల ఎఫ్ఎస్ఆర్ జీ.రమేష్, తిరుమలగిరి ఎఫ్ఎస్ఆర్ జి.లింగమల్లు, వలిగొండ జేఎఫ్ఎస్ఆర్ మహేందర్, భువనగిరి జేఎఫ్ఎస్ఆర్ పవన్ కుమార్, సూర్యాపేట మార్కెటింగ్ జెట్స్ అంజి, గణేష్, మహేష్, మొదలుకున్నవారు ఏరీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి దేవాలయంలో ఉత్తర నక్షత్ర పూజ.

ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్




సుల్తానాబాద్ మండల కేంద్రంలోని నీరుకుల్ల రోడ్ లో ఉన్న శ్రీ శ్రీ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో సోమవారం అయ్యప్ప స్వామి ఉత్తర నక్షత్ర పూజ కార్యక్రమంలో భాగంగా.. అర్చకులు సుంపటం కార్తీక్, రవీందర్, దత్తాత్రేయ, కార్తీక్ ఆచార్యుల సారధ్యంలో ఉదయం సుప్రభాత సేవ, గణపతి పూజ, లక్ష్మీ గణపతి హెూమము అనంతరం అయ్యప్ప స్వామి నామస్మరణ, సంకీర్తనలతో శరణు ఘోష చేస్తూస్వామివారికి పంచామృత సహిత ఫలాభిషేకం, అలంకారం, పుష్పార్చన, ధూపం దీపం,మహా నైవేద్యం, మహా హారతి, మంత్రపుష్పం, ఆశీర్వచనము అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు. అనంతరం మధ్యాహ్నం భక్తులకు, అయ్యప్ప మాలధారులకు దేవాలయ కమిటీ సభ్యులు నల్లవెల్లి సతీష్ అన్న ప్రసాద వితరణ చేశారు.ఈ సందర్భంగా జిల్లా గ్రంధాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ మాట్లాడుతూ.. భవ్యమైన మందిరంలో కొలువై ఉన్న అయ్యప్ప స్వామి ఉత్తర నక్షత్ర పూజ యొక్క విశిష్టతను తెలుపుతూ దేవాలయంలో కొనసాగుతున్న నిత్యాన్నదాన కార్యక్రమంలో స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కరుణాకటాక్ష కృపతో ప్రజలందరూ సుఖశాంతులతో విలసిల్లాలని ప్రార్థించారు. అలాగే భక్తులు, దాతలు ముందుకు వచ్చి దేవాలయ అభివృద్ధిలో భాగస్వాములవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో దేవాలయ శాశ్వత గౌరవాధ్యక్షులు శనిగరపు శంకరయ్య మిట్టపల్లి మురళీధర్ గురుస్వామి, మాటేటి శ్రీనివాస్ గురు స్వామితోపాటు అయ్యప్ప మాలాధారులు, దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కరీంనగర్ పాదయాత్రకు వేలాదిగా తరలిరావాలి

జోగు అంజన్న వలిగొండ నవంబర్ 25 ప్రజా గొంతుక ప్రతినిధి



ఈనెల 27, 28వ తేదీలలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో కరీంనగర్ నుండి వేములవాడ వరకు నిర్వహించే తెలంగాణ ఉద్యమకారుల విజయ సంకల్ప మహా పాద యాత్రలో తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమకారులు వేలాదిగా తరలివచ్చి ఉద్యమకారుల ఐక్యతను చాటాలని ఉద్యమకారుల పోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజన్న పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు పరచాలని, తెలంగాణ ఉద్యమకారుల పోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ పిలుపులో భాగంగా విజయ సంకల్ప మహా పాదయాత్ర నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. తెలంగాణ ఉద్యమకారులకు తెలంగాణ సంస్కృతి సారధిలో 1000 ఉద్యోగాలు కల్పించాలని, ప్రభుత్వం సంక్షేమ నిధిని ఏర్పాటు చేయాలని, తెలంగాణ ఉద్యమకారులను తెలంగాణ స్వతంత్ర సమరయోధులుగా గుర్తించి 25 వేల రూపాయల పెన్షన్ అందించాలని, అదేవిధంగా ఇందిరమ్మ ఇళ్ల పంపిణీలో ఉద్యమకారులకు, ఉద్యమ కళాకారులకు 10 శాతం రిజర్వేషన్ కల్పించాలని, ఉద్యమ వృద్ధ కళాకారులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. . సమావేశంలోమండల అధ్యక్షులు మారగొని శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ సీటుపై కొండా మురళీ గురి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చూపు..కొండా వైపే మొగ్గు!ఇచ్చిన హామీ మేరకు మాటను నిలబెట్టుకోనున్న సీఎం రేవంత్ రెడ్డి ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి:



వచ్చే మార్చిలో ఎమ్మెల్యేల కోటాలో నాలుగు ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ అవుతున్నాయి.వాటిలో ప్రస్తుతం శాసనసభలోని బలబలాల దృష్ట్యా కాంగ్రెస్ కు మూడు,బీఆర్ఎస్ కు ఒకటి దక్కే అవకాశాలున్నాయి.ఈ నేపథ్యంలో కాంగ్రెస్,బీఆర్ఎస్ ల నుంచి ఆశావాహులు ఎమ్మెల్సీల సీట్లపై నజర్ వేశారు.ప్రధానంగా కాంగ్రెస్ నుంచి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి అవకాశం దక్కని వారితో పాటు పలువురు సీనియర్ నేతలు ఎమ్మెల్సీ సీటు దక్కించుకునేందుకు అధిష్టానం వద్ద పావులు కదుపుతున్నారు.ఈ క్రమంలో ఓరుగల్లు నుంచికాంగ్రెస్ సీనియర్ నేత,మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీ మరోసారి శాసనమండలిపై కన్నిశారని చర్చ జోరుగా కొనసాగుతుంది.2023 ఎన్నికల్లో పరకాల నుంచి పోటీకి కొండా మురళీ ప్రయత్నాలు చేశారు.కానీ ఎన్నికల తర్వాత ఎమ్మెల్సీగా అవకాశం ఇస్తామని టీపీసీసీ అధ్యక్షుడిగా ఉన్న రేవంత్ రెడ్డి హామీ ఇవ్వడంతో ఆయన పరకాల బరి నుంచి తప్పుకున్నట్లు అప్పట్లో చర్చించుకున్నారు.ఆ తర్వాత జరిగిన పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పోచమ్మ మైదాన్ వద్ద జరిగిన సభలో కొండా మురళీకి ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని కార్యకర్తలు నినాదాలు చేశారు.కాగా సీఎం హెూదాలో రేవంత్ రెడ్డి స్వయంగా కొండా మురళీకి ఎమ్మెల్సీ పదవి ఇచ్చే బాధ్యత తనదని హామీనిచ్చారు.ప్రస్తుతం శాసనసభ్యుల కోటాలో ఎమ్మెల్సీ సీట్లు ఖాళీ అవుతుండడంతో కొండా మురళీకి ఎమ్మెల్సీ పదవిపై సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లుగా సమాచారం.2003లో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఘన విజయం సాధించి తొలిసారి శాసనమండలిలో కొండా మురళీ అడుగుపెట్టారు.ఆ తర్వాత 2015 డిసెంబర్ 11న జరిగిన ఎన్నికల్లో రెండవసారి బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.అయితే 2021 వరకు ఎమ్మెల్సీగా పదవీకాలం ఉన్నప్పటికీ 2018లో కొండా దంపతులు బీఆర్ఎస్ కు రాజీనామా చేసి కాంగ్రెస్ లో చేరారు.పార్టీ మారిన నేపథ్యంలో 2018 డిసెంబర్ 22న ఎమ్మెల్సీ పదవికి కూడా కొండా మురళీ రాజీనామా చేయాల్సి వచ్చింది.మూడోసారి శాసనమండలిలో అడుగుపెట్టేందుకు కొండా మురళీ ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తున్నారనే చర్చ కొనసాగుతుంది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం టీపీసీసీ అధ్యక్షుడి హెూదాలో ఒకసారి,సీఎం హెూదాలో మరోసారి కొండా మురళీకి ఇచ్చిన హామీ మేరకు ఎమ్మెల్సీ పదవిని కట్టబెడతారనే చర్చ ఉమ్మడి ఓరుగల్లు జిల్లాలో జోరుగా కొనసాగుతుంది.మంత్రి హెూదాలో కొండా సురేఖ ఉమ్మడి ఓరుగల్లు జిల్లా ప్రజల జీవితాలలో వెలుగులు నింపడానికి చేస్తున్న విశేష కృషితో పాటు..తన భర్త కొండా మురళీ ఏ పదవి లేకున్నా తనను నమ్ముకున్న నిరుపేదల కోసం నిరంతరం కష్టపడే మనస్తత్వం కలిగిన జనహృదయనేతకు ఎమ్మెల్సీ పదవి దక్కినట్లయితే..కొండా దంపతుల సారథ్యంలో ఉమ్మడి ఓరుగల్లు జిల్లాకు చెందిన పేద ప్రజల బ్రతుకులలో వెలుగులు నిండుతాయని ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనార్టీ వర్గాలకు చెందిన పలువురు మేధావులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.ఈ క్రమంలో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన మాటను నిలబెట్టుకునేందుకు కొండా మురళీకి ఎమ్మెల్సీ పదవిని కట్టబెట్టేందుకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానంతో చర్చలు జరుపుతున్నట్లు సమాచారం.

# బీసీ సేన నందిగామ మండల నూతన కమిటీ ఏర్పాటు

ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో




నందిగామ మండల కేంద్రంలో బీసీ సేన అసెంబ్లీ అధ్యక్షులు మేక్కొండ నరేష్ ఆధ్వర్యంలో బీసీ సేన సమావేశం నిర్వహించారు. నందిగామ కృష్ణ ఆధ్వర్యంలో మండల కమిటీ ఏర్పాటుచేయబడింది. మండల అధ్యక్షుడిగా ఆంజనేయులు, ఉపాధ్యక్షులుగా రాఘవేందర్ చారి నియమితులయ్యారు.సమావేశానికి ముఖ్య అతిథిగా బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ గారు హాజరై ప్రసంగించారు. రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పసుపుల ప్రశాంత్ ముదిరాజ్ గారు కూడా పాల్గొన్నారు.బర్క కృష్ణ మాట్లాడుతూ, “బీసీలు ప్రస్తుతం చాలా వెనుకబడిపోయారని, మౌనం వీడాల్సిన సమయం ఆసన్నమైందని” అన్నారు. బీసీ సమాజం ఐక్యంగా ముందుకు సాగితే ఏ రాజకీయ పార్టీలు తట్టుకోలేవు అని వ్యాఖ్యానించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు అన్ని రంగాల్లో 50% రిజర్వేషన్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.పసుపుల ప్రశాంత్ ముదిరాజ్ మాట్లాడుతూ, బీసీలు దేశం అంతటా ఐక్యంగా నిలబడడం అత్యవసరమని, బీసీల శక్తి ప్రదర్శనతో సమాజంలో మార్పు తేవాలని ఆకాంక్షించారు.ఈ సమావేశంలో బీసీ సేన నాయకులు సతీష్, గిరి రామ్ చందర్, శివ కుమార్ చారి, మల్లేష్ యాదవ్, బాలకృష్ణ, రాము, రాము చారి, అరవింద్, శ్రీను, మల్లేష్, రాకేష్, రాజశేఖర్, రామకృష్ణ, ప్రవీణ్, శంకర్, రాఘవేందర్, మనీ చారి, శ్రీకాంత్, నరేష్ గౌడ్, కుమ్మరి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.“బీసీల శక్తిని తక్కువగా అంచనా వేయవద్దు. బీసీలు ఐక్యంగా నిలబడితే సమాజంలో మార్పు సాధ్యమవుతుంది,” అంటూ సమావేశం ముగిసింది.

## నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ తరలివెళ్లిన వరంగల్ తూర్పు బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు...

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి:



రాష్ట్రంలో రైతులు,గిరిజనులు,దళితులు,ఆదివాసిలపై జరుగుతున్న దాడులకు నిరసనగా ఈ రోజు మహబూబాబాద్ లో కేటీఆర్ గారి అధ్యక్షతన తలపెట్టిన రైతు ధర్నా కార్యక్రమంకు తెలంగాణ రాష్ట్ర వరంగల్ తొలి మేయర్,మాజీ శాసనసభ్యులు,వరంగల్ తూర్పు బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో వరంగల్ తూర్పు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు భారీ ఎత్తున పెద్ద కాన్వాయ్ లో తరలివెళ్లారు.అనంతరం నన్నపునేని నరేందర్ జెండా ఊపి కార్యకర్తల భారీ కాన్వాయి ని ప్రారంభించారు.

## ప్రేమించిన అమ్మాయి మోసం చేసిందని మనస్థాపంతో వ్యక్తి హల్చల్

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి:




ఎంజీఎం కూడలిలో ఓ వ్యక్తి హల్చల్ ప్రేమించిన అమ్మాయి మోసం చేసిందని మనస్తాపం చెంది తల పగలకొట్టుకున్న వ్యక్తి.కాపాడిన ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది. ప్రథమ చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎంకి ఆసుపత్రికి తరలింపు ఆ వ్యక్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## శబరిమలకు 4వ సారి మహాపాదయాత్ర విజయవంతంగా పూర్తి చేసిన గొనె వీరేందర్ రెడ్డి గురుస్వామి

ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా లోని, రేగడి చిలకమర్రి:




శబరిమలకు మహాపాదయాత్రగా ప్రతీ సంవత్సరం వెళ్లే భక్తులలో గొనె వీరేందర్ రెడ్డి గురుస్వామి ఈ ఏడాది నాలుగోసారి మహాపాదయాత్ర విజయవంతంగా పూర్తి చేశారు. అల్లం శ్రీనివాస్ రెడ్డి గురుస్వామి ఆశీస్సులతో, రేగడి చిలకమర్రి గ్రామం నుంచి 1200 కిలోమీటర్ల మేర పాదయాత్రగా బయలుదేరి, శ్రీ హరిహరసుత అయ్యప్ప స్వామిని దర్శించుకున్నారు. స్వగ్రామానికి తిరిగి వచ్చిన అనంతరం, వీరేందర్ రెడ్డి తన తల్లిదండ్రులకు పాదాభివందనం చేసి పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, అయ్యప్ప భక్తులు ఘనంగా ఆయనను సత్కరించారు. శాలువాతో సన్మానించడమే కాకుండా, భక్తులు ఆయన ఆధ్యాత్మిక అంకితభావానికి ప్రశంసలు అందించారు. సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ, "శ్రీ హరిహరసుత అయ్యప్ప స్వామి దయతో, అల్లం శ్రీనివాస్ రెడ్డి గురుస్వామి ఆశీస్సులతో మహాపాదయాత్ర విజయవంతమైంది. ఈ ఆధ్యాత్మిక యాత్ర మాకు సంతృప్తి, ఆనందాన్ని అందించింది. అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ మా కుటుంబం మీద ఉండాలని కోరుకుంటున్నాం," అని చెప్పారు.

## కార్తీక ఆఖరి సోమవారం సందర్భంగా శివాలయంలో మహా అన్నదానం





ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం పాత చర్ల శివాలయం కమిటీ ఆధ్వర్యంలో క్రోధి నామ సంవత్సరం కార్తీకమాసం నాలుగవ సోమవారం సందర్భముగా చర్ల మండల భక్తుల అందరి సహకారంతో సామూహిక మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ అన్నదాన కార్యక్రమంలో రెండు వేల మంది భక్తులు అన్న ప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కార్తీకమాసంలో శివాలయంలో రుద్రాభిషేకం పూజలతో పాటు మహా అన్నదానాన్ని ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు.సేసెట్టి.సాంబయ్య.దొడ్డి.రమణారావు.పెందుర్తి.ఆంజనేయులు. గోగిరాజు.ఎడారి భూపతి.దల్లి సత్యనారాయణ.గోరంట్ల వెంకన్న మహిళలు దొడ్డి మహాలక్ష్మి.మీసాల సరస్వతి.దొడ్డి కళ్యాణి.శేశెట్టి.మంజుల. మిత్తిపాటి రమణ.మాలతి.తదితర భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


## కేటీఆర్ కు స్వాగతం పలికిన మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి:



మానుకోట గడ్డ పై కేటీఆర్ కు స్వాగతం పలికిన తెలంగాణ రాష్ట్ర వరంగల్ తొలి మేయర్,మాజీ శాసనసభ్యులు, వరంగల్ తూర్పు బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి నన్నపునేని నరేందర్ మరియు వరంగల్ తూర్పు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పార్టీ శ్రేణులు మరియు 41వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్త మహమ్మద్ అలీ భారీ ఎత్తున స్వాగతం పలికారు.

## సత్య నారాయణ స్వామి వ్రత పూజలో పాల్గొన్న షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



ప్రజా గొంతుక చేగూర్:

చేగూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మంచనపల్లి అంజన్ గౌడ్ ఇంటిలో నిర్వహించిన సత్య నారాయణ స్వామి వ్రతం పూజలో షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రత్యేకంగా పాల్గొన్నారు.ఈ పూజ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు జంగ నరసింహ, తదితరులు హాజరై పూజకు మద్దతు తెలిపారు.ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్వామివారికి పూజలు నిర్వహించి, ప్రాంత ప్రజల శ్రేయస్సు కోసం ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆధ్యాత్మిక చింతన సమాజంలో ఒకతరహా సామరస్యాన్ని నెలకొల్పుతుందని పేర్కొన్నారు.ఈ పూజ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కుటుంబ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గర్భిణీల ఆరోగ్యంపై దృష్టి సహకరించాలి.



శివంపేట ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 25:

మెదక్ జిల్లా. శివంపేట మండల పి హెచ్ సి పరిధిలోని గోమారం సబ్ సెంటర్ ను జిల్లా ఇమ్మునైజేషన్ అధికారి డాక్టర్. మాధురి సందర్శించారు. గ్రామాలలో రక్తహీనత కలిగిన గర్భిణీల ఆరోగ్యపై దృష్టి సహకరించాలని తెలిపారు. ప్రతి చిన్నారికి వ్యాధి నిరోధక టీకాలను, గర్భిణీలకు ఇచ్చే టీకాలను క్రమం తప్పకుండా అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిపిహెచ్ఎన్ మంగ తదితరులు పాల్గొన్నారు.

## మానసాదేవి హెూమం కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పోరేషన్ ప్రగతి నగర్ లో పట్టాభి రామాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణములోని గౌరీ శంకర స్వామి ఆలయంలో కార్తీకమాసాన్ని పురస్కరించుకొని మానసాదేవి హెూమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర పార్టీ నాయకులు కూన శ్రీశైలం గౌడ్, మాడుగుల నాగఫణిశర్మ లు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సినీ నటుడు సుమన్, పిసిసి ప్రధాన కార్యదర్శి భూపతి రెడ్డి , ఆలయ కమిటీ చైర్మన్ సుధీర్ రెడ్డి, సెక్రెటరీ ధనరాజ్ యాదవ్, అరవింద్ వెంకట్ రెడ్డి, రంగారెడ్డి,రాములు, రవీందర్,తులసీదాస్, ఉమా,జయ వెంకటేశ్వరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సోమేశ్వర ఆలయగజస్తంభ ప్రతిష్టాపన మహెూత్సవం.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 25 :



మెదక్ జిల్లా శివంపేట మండలం,గూడూరు గ్రామంలోపురాతన శ్రీ సోమేశ్వర ఆలయ గజ స్తంభం ప్రతిష్టాపన మహెూత్సవ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎరుకుల సంఘం జిల్లా అధ్యక్షులు ఎరుకుల బిక్షపతి, బీజేవైఎం మండల అధ్యక్షులు భాస్కర్, నాయకులు, కార్యకర్తలు,గ్రామ ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర సాంస్కృతిక సారధి చైర్ పర్సన్ గా వెన్నెల బాధ్యతలు.

పుష్పగుచ్చమిచ్చి అభినందనలు తెలిపిన బండారి గంగాధర్.
శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 25:



తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సారధి చైర్ పర్సన్ గా గద్దర్ కుమార్తె డాక్టర్ వెన్నెల సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి, మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సువాసిని రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రముఖ సంఘ సేవకులు బీసీ నాయకులు బండారి గంగాధర్, మాలల హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మల మైసయ్య, వెల్దుర్తి మాజీ ఎంపీపీ నరేందర్ రెడ్డి, అల్లిపూర్ రమేష్, సూరారం స్వామి, జనార్ధన్ శంభోని రాజ్ కుమార్ గౌడ్, మరియు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## అనారోగ్యంతో లైన్ మెన్ మృతి.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 25 :



మెదక్ జిల్లా.శివంపేట మండలం, చండి గ్రామానికి చెందిన విద్యుత్ శాఖ లైన్ మెన్ ఉప్పరి వెంకటేశం వయసు 45 అనారోగ్యంతో సోమవారం మృతి చెందాడు. చండి గ్రామానికి చెందిన ఉప్పరి వెంకటేశం తూప్రాన్ పట్టణంలో లైన్ మెన్ గా విధులు నిర్వహిస్తున్నాడు. నెల రోజులుగా అనారోగ్యంతో చికిత్స పొందుతూ సోమవారం రోజున ఉదయం మృతి చెందాడు. వెంకటేశం మృతి పట్ల విద్యుత్ శాఖ సిబ్బంది సంతాపం తెలిపారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక... గ్రీవెన్స్





34 దరఖాస్తులు స్వీకరణ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.
ప్రజాగొంతుక న్యూస్ (మెదక్ ప్రతినిధి)

సోమవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హల్ లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా లోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్య ల పైన జిల్లా కలెక్టర్ కు వినతులను సమర్పించారు,ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... గ్రీవెన్స్ దరఖాస్తు లను పరిష్కరించడం లో వివిధ శాఖల అధికారులు బాధ్యత యుతంగా పని చేయాలన్నారు,గ్రీవెన్స్ దరఖాస్తులకు అధికారులు అధిక ప్రాధాన్యత ఇస్తూ... సత్వర పరిష్కారం చూపి ప్రజలకు ఊరట కల్పించాలన్నారు,ప్రతీ వారం వచ్చే వినతులను ... ఎప్పటికప్పుడు ఆయా దరఖాస్తులను ప్రాధాన్యత క్రమం లో పరిశీలించి ప్రజల సమస్యలను పరిష్కరించాలన్నారు .క్షేత్ర స్థాయిలో ఆర్జిదారుల సమస్య లు పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు,ఈ నాటి ప్రజావాణి కార్యక్రమానికి 34 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని ధరణి- 16, పెన్షన్ -3, ఉపాధి కోసం- 2 ఇతర సమస్యలు - 13 దరఖాస్తులు ఉన్నాయి.ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్ ,జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు సంబంధిత ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యుడిగా బచ్చనబోయిన శివ.

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..



ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యుడుగా గుర్రంపోడు మండలం, పోచంపల్లి గ్రామానికి చెందిన బచ్చనబోయిన శివ రెండవ సారి ఎన్నికయ్యారు. ఈనెల 22 నుండి 24వ తేదీ వరకు ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని గోరఖ్పూర్ నగరంలో జరిగిన 70వ ఏబీవీపీ జాతీయ మహాసభలు నిర్వహించడం జరిగింది. ఈ మహాసభలో జాతీయ కార్యవర్గ సభ్యులుగా రెండవ సార శివ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా శివ మాట్లాడుతూ తనపై విశ్వాసం ఉంచి జాతీయ కార్యవర్గ సభ్యుడిగా ఎంపిక చేసినందుకు గర్వపడుతున్నాని అన్నారు. అధిష్టానం తనపై నమ్మకం ఉంచి తనకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తానని తెలిపారు. విద్యార్థులకు నిరుద్యోగులకు అండగా నిలుస్తానని చెప్పారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన భారత స్థాయి అధికారులకు ధన్యవాదములు తెలియజేశారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుని విద్యార్థులు నిరుద్యోగుల కోసం కృషి చేస్తానని, విద్యార్థులందరినీ దేశ భక్తి వైపు నడిపిస్తానని శివ చెప్పారు. జాతీయ కార్యవర్గ సభ్యుడిగా ఎంపికైన శివకు జిల్లాలో పలువురు అభినందించారు.

# రాయికల్ మండలఎమ్మార్పీఎస్ పూర్తి స్థాయి కమిటీ ఎన్నిక

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్



జగిత్యాల జిల్లా రాయికల్ మండల కేంద్రంలో ఎమ్మార్పీస్ మండల నిర్మాణ కమిటీ ఇన్చార్జి పోడేటీ సునీల్ మాదిగ ఆధ్వర్యంలో మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు దుమల గంగారాం మాదిగ ఎమ్మార్పీస్ జిల్లా అధ్యక్షులు సురుగు శ్రీనివాస్ మాదిగ హాజరై మాట్లాడుతూ మన్య శ్రీ మంద కృష్ణమాదిగ గారి ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లాలో జరిగినటువంటి ఉమ్మడిగా జిల్లా సమీక్ష సమావేశంలో తీసుకున్నటువంటి నిర్ణయంలో భాగంగా నూతన మండల కమిటీ ఏర్పాటు చేసి రానున్న రోజుల్లో ఎమ్మార్పీఎస్ ని బలోపేతం చేసి మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టడానికి రాయికల్ మండల అధ్యక్షులుగా దొబ్బల వేణు గోపాల్ అధికార ప్రతినిధిగా పాలెపు సురేష్ ఉపాధ్యక్షులుగా నక్క భీమేశ్ ప్రధాన కార్యదర్శిగా బెక్కం వెంకటేష్ ప్రచార కార్యదర్శిలుగా కండ్లపల్లి నరేష్ మరంపల్లి గంగారెడ్డి మండల కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది తదితరులు పాల్గొన్నారు

# టిడిపి సభ్యత్వ నమోదుకు మంచి స్పందన

ప్రజా గొంతుక న్యుస్/ చౌటుప్పల్



చౌటుప్పల్ మండల తంగడపల్లి మున్సిపల్ కేంద్రంలో సోమవారం రోజు తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది సభ్యత్వ నమోదు కార్యక్రమంలో చౌటుప్పల్ టీడీపీ మున్సిపల్ అధ్యక్షుడు సుంకరి జంగయ్య గౌడ్ మాట్లాడుతూ టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమనికి మంచి స్పందన వస్తోంది అని కొనియాడారు. ఇదే విధంగా ముందుకు వెళ్ళాలని అలాగే రాబోవు స్థానిక సంస్థల మరియు మున్సిపల్ ఎలెక్షన్స్ లో ఇదే ఉత్సాహంతో ముందుకు వెళ్ళాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండల ప్రధాన కార్యదర్శి వర్కల వెంకటేశం గౌడ్,మున్సిపల్ ప్రధాన కార్యదర్శి సిలివేరు రాజు,మండల ప్రచార కార్యదర్శి గోగినేని కృష్ణతేజ,మండల గీతా కార్మిక అధ్యక్షుడు కంచర్ల మరయ్య,టీడీపీ సీనియర్ నాయకులు కొండూరు నరసింహ,ముమ్మిడి లింగాచారి, సిలివేరు గాలయ్య,బోడ్డు రాందాస్ తదితరులు పాల్గోన్నారు.

# రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ప్రభుత్వ పాఠశాల విద్యార్థినీలు

ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్



పెద్దపల్లి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో సుల్తానాబాద్ మండల గట్టేపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థినిలు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. షాట్ పుట్ 12 సంవత్సరాల బాలికల విభాగంలో జి రమ్య ప్రథమ స్థానంలో నిలిచింది. జావలిన్ త్రో 12 సంవత్సరాల విభాగంలో జోయా నవాజ్ ప్రథమ స్థానంలో నిలువగాహఫ్సా ఐమాన్ ద్వితీయ స్థానం నిలిచి గౌసియా తృతీయ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా విద్యార్థినీలను పాఠశాల హెచ్ఎం వి అన్నపూర్ణ, పిడి ప్రణయ్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు అభినందించారు.

## మోడీ పాలనలో రైతులు దివాలా. రైతు కూలీల సంక్షేమంపై శ్వేత పత్రం విడుదల చేయాలి. స్వామినాథన్ సిఫారసులు అమలు చేస్తేనే రైతులకు న్యాయం. పి.సురేష్ సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు

ప్రజా గొంతుక న్యూస్ గండీడ్ నవంబర్ 25





దేశ ప్రధాని నరేంద్ర మోడీ అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలతో దేశ రైతాంగం దివాలా తీసిందని సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి.సురేష్ ధ్వజమెత్తారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల రైతు పక్షపాత విధానాలను నిరసిస్తూ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఆర్. అల్వాల్ రెడ్డి నేతృత్వంలో గత ఐదు రోజులగా జిల్లా వ్యాప్తంగా కొనసాగుతున్న రైతు రక్షణ యాత్ర మహమ్మదాబాద్ మండల కేంద్రానికి చేరుకొని బస్టాండ్ కూడలిలో సభ జరిగింది. ముందుగా కళాకారులు ప్రదర్శించిన నృత్యాలు, రైతు చైతన్య గీతాలు ప్రజలను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పి.సురేష్ మాట్లాడుతూ:-రైతు ఓట్ల లబ్ది కోసం పాలకులు ఎన్నికల ముందు పొగడ్తలతో రైతు సంక్షేమ హామీలతో ఉదరగొట్టి గద్దెనెక్కిన తర్వాత రైతుల సంక్షేమానికి ఉరితాళ్ళు పేనే మోసపూరిత పాలసీలు అమలు చేస్తున్నారని మండిపడ్డారు. మోడీ ప్రభుత్వం తెచ్చిన నూతన రైతు చట్టాలు రైతుల అస్తిత్వాన్ని దెబ్బతీసే విధంగా ఉన్నాయని దెబ్బతీసే విధంగా ఉన్నాయని ఆరోపించారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేయాలని దేశవ్యాప్తంగా రైతులు గగ్గోలు పెడుతున్న కేంద్ర ప్రభుత్వం చోద్యం చూస్తుందన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు జరుగుతేనే రైతులకు కొంతనైన న్యాయం జరుగుతుందని అన్నారు. రైతు కూలీల సంక్షేమంపై ప్రభుత్వం తక్షణమే శ్వేత పత్రం విడుదల చేయాలని అన్నారు. మార్పు పేరుతో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన లేకుండా రైతు రుణమాఫీ, పెట్టుబడి రుణం విడుదల చేయాలని, వలసలకు నిరక్షరాస్యతకు పేదరికానికి నిలయమైన ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పెండింగ్ ప్రాజెక్టులను, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేసి రైతులకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. అసైన్మెంట్ చట్టం, ఆర్ ఓ ఆర్ చట్టం, సీలింగ్ యాక్ట్ లను పకడ్బందీ అమలు చేయాలని, ప్రభుత్వం మిగులు భూములను పేదలకు పంచాలని, పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, ప్రకృతి వైపరీత్యాలలో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఆర్.అల్వాల్ రెడ్డి, సంతోష్, గోపాల్ ,తుపాకుల వెంకటేష్, నరసింహ, భీమయ్య, రాములు, హనుమయ్య, కృష్ణయ్య, యాదయ్య, రాజు, సవరన్న తదితరులు పాల్గొన్నారు.

## మైనంపల్లి రోహిత్ ఆద్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ ఫండ్ చెక్కుల పంపిణీ



ప్రజాగొంతుక న్యూస్ పాపన్నపేట:

మండల కేంద్రమైన పాపన్నపేట గ్రామంలో బాధితులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ ను మైనంపల్లి రోహిత్ ఆధ్వర్యంలో చెక్కులను సోమవారం కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు గ్రామంలో ముగ్గురికి సహాయం మంజూరు అయింది,పాపన్నపేటకు చెందిన, గిరి గల్ల శ్రీనివాస్ గౌడ్, శ్రీరామ్ దుర్గేష్, బేతయ్యలకు సీఎం రిలీఫ్ ఫండ్ పందు చెక్కులను అందజేశారు, ఈ కార్యక్రమంలో, డిసిసి అధికార ప్రతినిధి శ్రీకాంత్ అప్ప, కిసాన్ సేల్ జిల్లా కార్యదర్శి నీటలక్షప్ప, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ ఆకుల శ్రీనివాస్, నరేందర్ గౌడ్, పాపన్నపేట మాజీ కో ఆప్షన్స్ సభ్యులు ఎండి గౌస్, మైనార్టీ సీనియర్ నాయకులు ఎండి కలిమ్ మియా, దోమకొండ కిషన్ రెడ్డి, కుమ్మరి పోచయ్య లక్ష్మణ్ విట్టల్,దుర్గేష్, ఆవేద హుస్సేన్, లాలయ్య, తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# జడ్పీహెచ్ఎస్ లింగోజిగూడెంలో మాక్ అసెంబ్లీ

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

జడ్.పి.హెచ్.ఎస్ లింగోజిగూడెం, చౌటుప్పల్ మండలం లో ఉపాధ్యాయుల సహకారంతో విద్యార్థులు మాక్ అసెంబ్లీ విజయవంతంగా నిర్వహించారు. మాక్ అసెంబ్లీలో కాంగ్రెస్, టిఆర్ఎస్, బిజెపి పార్టీ లోని శాసనసభ్యులు, మంత్రులుగా విద్యార్థులచే పాత్రలు చేయించి నిజంగా అసెంబ్లీ సమావేశాలు ఎలా జరుగుతాయో కళ్లకు కట్టినట్లుగా నిర్వహించారు. అధికార పార్టీ ప్రతిపక్ష పార్టీలు వేసిన ప్రశ్నలకు చాకచక్యంగా సమాధానం చెప్పారు. ముఖ్యంగా రేవంత్ రెడ్డి పాత్ర పదవ తరగతి చదువుతున్న చరణ్ ఎంతో చక్కగా నిజంగా ముఖ్యమంత్రి గారు మాట్లాడుతున్నారా అన్నట్టుగా మాక్ అసెంబ్లీలో తన నటన తన ప్రతిభను చూపించి విద్యార్థులను ఉపాధ్యాయులను ఆశ్చర్య పరిచాడు. ప్రభుత్వం చేసినటువంటి అభివృద్ధి పనులు చేస్తున్నటువంటి అభివృద్ధి పనులు,నిరుద్యోగ సమస్య,కుల గణన,టీచర్ల నియమాకం, మధ్యాహ్న భోజనం, గ్రూప్ వన్, గ్రూప్ టు నియామకాలు రైతు రుణం, రైతు యొక్క భరోసా వాటి గురించి తాము చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు గురించి రేవంత్ రెడ్డిగా నటించిన చరణ్ ఎంతో చాకచక్యంగా తనదైన శైలిలో నిర్వహించాడు. అసెంబ్లీ వాతావరణం పిల్లలకు కండ్లకు కట్టే విధంగా విద్యార్థులు ఎంతో చక్కగా నిర్వహించారు. ప్రతిపక్ష నేతగా పదవ తరగతి నికిత తన ప్రతిభను చూపించి అధికార పక్షాన్ని కట్టడి చేయడానికి ప్రయత్నం చేశారు. అసెంబ్లీ తీర్మానాలుచేశారు. అసెంబ్లీ శీతాకాల సమావేశాలు ముగించి మూడు బిల్లులకు ఆమోదం ఆమోదముద్ర వేస్తున్నట్టు స్పీకర్ గా నటించిన లక్ష్మీ భవాని ఎంతో చక్కగా సమావేశాలను నడిపారు. కార్యక్రమాన్ని సోషల్ ఉపాధ్యాయురాలు శ్రీమతి విజయలక్ష్మి పర్యవేక్షణలో జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కూరెళ్ల శ్రీనివాస్ మరియు ఉపాధ్యాయులు మాధవరెడ్డి, అరుణ, పురుషోత్తమ చారి, రమేష్ రెడ్డి, అనిల్ కుమార్,దేవేందర్ పాల్గొన్నారు.




# నష్ట పోతున్న చేతి వృత్తిదారులు

దరఖాస్తులను వెంటనే ఆన్ లైన్ చేయాలి.

ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి. మంద అశోక్

సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య..ఎర్రుపాలెం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం ద్వారా 14 రకాల చేతి వృత్తిదారుల నుండి దరఖాస్తులను స్వీకరించి కొద్దిమంది లబ్ధిదారుల దరఖాస్తులు మాత్రమే ఆన్ లైన్ చేసి మరి కొద్ది లబ్ధిదారుల దరఖాస్తులు ఆన్ లైన్ చేయకపోవడం వలన చేతి వృత్తిదారులు నష్టపోతున్నారని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య విమర్శించారు.మండల కేంద్ర%శీ% లో గల మండల ప్రజా పరిషత్ కార్యాలయ%శీ% నందు ప్రతి సోమవారం నిర్వహించబడుతున్న మండల స్థాయి ప్రజావాణిలో తాసిల్దార్ మన్నే ఉషా శారదకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో చేతివృత్తుదాలతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ ఆన్ లైన్ లో లబ్ధిదారులు ఇచ్చిన దరఖాస్తులను నమోదు చేసిన వారు శిక్షణ పొందారని తెలిపారు. చేతి వృత్తిదారుల నుండి దరఖాస్తులను పొందిన కొన్ని గ్రామ పంచాయతీల నందు లబ్ధిదారుల దరఖాస్తులను నమోదు చేయకపోవడం వలన శిక్షణకు పిలవలేదని తెలిపారు. ధరఖాస్తు పెట్టుకున్న లబ్ధిదారులు పనులు మానుకొని మండల కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని చేతి వృత్తిదారులు ఇచ్చిన దరఖాస్తులన్నిటిని వెంటనే ఆన్ లైన్ ఐడి లో నమోదు చేసి సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అధికారులు స్పందించి చేతి వృత్తిదారుల సమస్యను పరిష్కరించాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ గామాసు జోగయ్య, నాగులవంచ వెంకటరామయ్య, దూదిగ%శీ% బసవయ్య, కూడెల్లి నాగేశ్వరరావు గౌరజు నాగరాజు మోహన్ రావు నాగులవంచల నాగరాజు సాయిరాం తదితరులు పాల్గొన్నారు.



## బాక్స క్రికెట్ ను ప్రారంభించిన సబితా ఇంద్రారెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 25 చిక్కిరి శ్రీకాంత్



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మీర్ పేట్ మునిసిపల్ కార్పోరేషన్ పరిధిలోని 04వ డివిజన్ పరిధిలోని జిల్లెలగూడ రాఘవేంద్ర నగర్ కాలనీ నందు నూతనంగా ఏర్పాటుచేసిన "బాక్స క్రికెట్" ను ప్రారంభ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న మాజీమంత్రి మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే పట్లోల్ల సబితాఇంద్రారెడ్డి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మీర్ పేట్ మునిసిపల్ కార్పోరేషన్ ఫ్లోర్ లీడర్లు శ్రీ అర్కల భూపాల్ రెడ్డి,మీర్ పేట్ బి.ఆర్.యస్ పార్టీ అధ్యక్షుడు శ్రీ అర్కల కామేష్ రెడ్డి,శ్రీ కీసర గోవర్ధన్ రెడ్డి,స్థానిక కార్పొరేటర్ శ్రీ సిద్ధాల పద్మ అంజయ్య, కార్పొరేటర్లు శ్రీమతి సిద్దాల లావణ్య బీరప్ప,శ్రీ ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్, బి.ఆర్.యస్ పార్టీ నాయకులు పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, గోపి యాదవ్,మరియు నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## పదునెట్టంబడి మహాపడి పూజ మహోత్సవంలో పాల్గొన్న శ్రీరాములు అందెల

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీరాములు యాదవ్ ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 25 చిక్కిరి శ్రీకాంత్



రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం యాచారం మండల్ లో మాజీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొప్పు భాష పదునెట్టంబడి మహాపడి పూజ మహోత్సవంలో బిజెపి జాతీయ నాయకులు మురళీధర్ రావు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ తో కలిసి పాల్గొనడం జరిగింది. అనంతరం వారు అయ్యప్పల ఆశీస్సులు తీసుకున్నారు. అయ్యప్ప స్వామికి వేదమంత్రాలతో మెట్ల పూజ, దీపారాధన, అయ్యప్ప స్వామి జోలపాటలతో ఆ ప్రాంతమంతా మారుమోగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు తల్లోజు ఆచారి, మహేశ్వరం అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, శ్రీశైలం బిజెపి మరియు బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

## స్కేటింగ్ ఛాంపియన్షిప్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అంబిటస్ ద స్కూల్ విద్యార్థులు

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్




యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం వలిగొండ రోడ్డు లో గల అంబిటస్ ద స్కూల్ కు చెందిన విద్యార్థులు, ఏ ఎస్ ఆర్ ఇంటర్ స్కూల్ హైదరాబాద్ వారు నిర్వహించిన రెండవ స్కేటింగ్ ఛాంపియన్షిప్ లో విశేష ప్రతిభను కనబరిచారు. అంబిటస్ ద స్కూల్ నుండి 24 మంది పాల్గొనగా వారిలో 12 మంది విద్యార్థులు విశేష ప్రతిభ కనబరచి విజేతలుగా నిలిచారు. స్కేటింగ్ ఛాంపియన్షిప్ పోటీలలో విశేష ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఏ ఎస్ ఆర్ ఇంటర్ స్కూల్ ఛాంపియన్షిప్ వారు బహుమతులు, సర్టిఫికెట్లను అందజేశారు. అనంతరం అంబిటస్ విద్యా సంస్థల చైర్మన్ కుంచారం జైపాల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు అన్ని రంగాలలో రాణించాలని అన్నారు. 2024 - 25 విద్యా సంవత్సరంలో ప్రారంభించిన పాఠశాలలో విద్యార్థులు స్కేటింగ్ ఛాంపియన్షిప్ లో తొలిసారిగా తమ విశేష ప్రతిభను కనబరచడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ స్కేటింగ్ కోచ్ సిహెచ్ సైదులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆల్ నూర్ బైతుల్ మాల్ సొసైటీ ఆధ్వర్యంలో పేదలకు నగదు పంపిణీ




ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోనీ బంగారిగడ్డ లోఅనారోగ్యం తో బాధ పడుతున్న మొహమ్మద్ హాజీ కి మరియు మొహమ్మద్ యూసుఫ్ కూతురు పెళ్లికి ఆల్ నూర్ బైతుల్ మాల్ సొసైటీ తరపు నుండి 11,000 రూపాయలు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఆల్ నూర్ భైతుల్ మాల్ అధ్యక్షులు సయ్యద్ వహీద్ మాట్లాడుతూ ఆల్ నూర్ బైతుల్ మాల్ సొసైటీ నిరుపేదల సంక్షేమం కోసం గత 20 సంవత్సరాలుగా కృషి చేస్తున్నది అని తెలిపారు. పేదల సంక్షేమం కోసం ఎవరైనా జకాత్ , ఫిత్రా ఇవ్వాలనుకుంటే మా సంస్థకు ఇవ్వగలరని కోరారు. కార్యక్రమంలో సభ్యులు హాఫిజ్ ఖమృద్దీన్, ఎండీ జాఫర్, సయ్యద్ ఇబ్రహీం , మీర్ షాహద్ అలీ, ఎండీ యూసుఫ్ , అతహర్ తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర సర్వేలో వివరాలు తెలియజేయండి

ఎంపీడీవో జితేందర్ రెడ్డి వలిగొండ నవంబర్ 25 ప్రజా గొంతుక ప్రతినిధి



వలిగొండ మండలంలోని వివిధ గ్రామాలలో ఉన్న ప్రజలందరూ ఇంటింటి సమగ్ర సర్వేలో తమ పూర్తి వివరాలు తెలియజేయాలని ఎవరైనా ఇంటి వద్ద లేకుంటే వారి వివరాలను ఒకటి రెండు రోజుల్లో మండల పరిషత్ కార్యాలయంలో నమోదు చేయించుకోవాల్సిందిగా ఎంపీడీవో జితేందర్ రెడ్డి సోమవారం విలేకరులసమావేశంలో తెలిపారు

## అయ్యప్ప స్వామిదేవాలయంలో అన్న ప్రసాద వితరణ



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలోని అయ్యప్పస్వామి దేవాలయంలో సోమవారం రోజున అన్న ప్రసాద వితరణను ముగుదాల రమేష్ గౌడ్ - సాహితీ దంపతులు నిర్వహించినారు ఈ సందర్భంగా అన్న ప్రసాద వితరణ దాత మాట్లాడుతూ అయ్యప్ప మాల వేయడం పూర్వజన్మలు చేసుకున్న పుణ్యఫలం అయ్యప్ప మాల వేసుకున్న వారికి అన్నదానం చేయడం మా అదృష్టం అయ్యప్ప అనుగ్రహంతో ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో ఉండి భక్తి మార్గంలో నడవాలని కోరినారు ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్ గురు స్వామి వ్యవస్థాపక అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి గురు స్వామి చింతల సాయిలు పెద్దగోని రమేష్ గౌడ్ సుక్క సుదర్శన్ గుత్తికొండ సుధీర్ కుంటల శశికాంత్ గోషిక రాజేందర్ బోరం రాజశేఖర్ రెడ్డి బొడ్డు రాజేందర్ రెడ్డి మాదాని సంపత్ శ్రీను నరసింహ అనిల్ కుమార్ తూర్పాటి వెంకటేష్ బోరెం దయాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## వస్త్రాలంకరణ మరియు నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు





ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి.మంద అశోక్

మధిర మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జింకల కోటేశ్వరరావు-రాజేశ్వరి దంపతుల కుమార్తె చరిష్మా వస్త్రాలంకరణ కార్యక్రమం మరియు నూతన గృహప్రవేశ కార్యకకార్యక్రమానికి హాజరై చిన్నారి చరిష్మా ఆశీర్వదించిన మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ మధిర మున్సిపల్ వైస్ చైర్మన్ యరమల విద్యాలత మండల ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు దారా బాలరాజు సీనియర్ కాంగ్రెస్ నాయకులు కర్నాటి రామారావు, నిడమానూరు వంశీకృష్ణ భరత్ విద్యా సంస్థల అధినేత వెంకటరెడ్డి పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు బిట్ర ఉద్దండయ్య తలుపులు వెంకటేశ్వర్లు ఆవుల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## బంగారు పతకం సాధించిన విద్యార్థులు



ప్రజా గొంతుక న్యూస్ మహమ్మదాబాద్ నవంబర్ 25 మహబూబ్ నగర్ జిల్లా మహ్మదాబాద్ మండలం

కస్తూరిబా గాంధీ స్కూల్ నుండి జడ్చర్ల మండలంలో 20 లో నేషనల్ కరాటే చాంపియన్ షిప్ 2024బి25 మెదటి బహుమతి తో పాటు బంగారు పతకం సాధించిన విద్యార్థులు వి.వేన్నెల, వై.అపర్న,,కే.శ్రీలత,కే.గంగోత్రి, కే.సోను,రెండవ బహుమతితో పాటు వేండి బహుమతి సాధించిన విద్యార్థులు వి.నందిని,ఎస్.స్రవంతి,వి.లాలిత,ముడవ బహుమతి తో పాటు సాధించిన విద్యార్థులు కే.లక్ష్మీ,కే.అనిత, పి.కీర్తాన, నాలుగువ బహుమతి తో పాటు సాధించిన విద్యార్థులు పి.సాహితి,వై.వైష్నావి,జే.సావిత్రి,ఈ విద్యార్థులను అభినందనలు తెలియజేయడానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, లక్ష్మి బాయి,ఈ కార్యక్రమంలో పాల్గొన్న టిపిసిసి ఆర్గనైజేషన్ సెక్రెటరీ ఈ రాములు, మాజీ ఎంపీపీ శాంతి రంగ్య నాయక్, మాజీ కో ఆప్షన్ రహీం, మాజీ ఎంపిటిసి అక్బర్ , రిటైర్ టీచర్ ముంత్తాజ్, సుమన్ జి, మరియు పాఠశాల ఉపాధ్యాయురాలు ఉపాధ్యాయులందరూ పాల్గొనడం జరిగింది

## ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా లలపిర్యాదిదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించిన.

జిల్లా అదనపు ఎస్.పి. అడ్మిన్ శ్రీ.ఎస్. మహేందర్. ప్రజాగొంతుక (మెదక్ ప్రతి నిది):






సోమవారం రోజు మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్.పి,డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్, ఆదేశానుసారం జిల్లా అదనపు ఎస్.పి. అడ్మిన్,ఎస్. మహేందర్, ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది,సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్ఐ మరియు సిఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని మరియు పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్చందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని తెలియజేశారు, ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నాము అని తెలియజేశారు.

# రేవంత్ రెడ్డి సర్కార్ మరో శుభవార్త

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




రేవంత్ రెడ్డి సర్కార్ మరో శుభవార్త చెప్పేందుకు సిద్ధమవుతోంది. తెలంగాణ ప్రజలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న పథకాల్లో ఆసరా పెన్షన్ కూడా ఒకటి.గతంలో వృద్ధులు, వితంతువులు,బీడీ కార్మికులకు నెలకు 2 వేలు,దివ్యాంగులకు 4 వేలు ఇస్తుండగా.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక అందరికీ 2 వేలు పెంచి ఇస్తామని హామీ ఇవ్వగా.ఇప్పటివరకు అమలవ్వలేదు. కాగా.ఈ పెంచిన డబ్బులతో ఆసరా పింఛను పథకాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.తెలంగాణలో అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తవుతున్న నేపథ్యంలో రేవంత్ రెడ్డి సర్కార్.. కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో ఒక్కొక్కటిగా అమలు చేస్తూ వస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. ఏడాది పూర్తవుతున్న సందర్భంగా పలు కీలక హామీలను అమలు చేయాలని భావిస్తోంది. ఇప్పటికే.. ఆరు గ్యారెంటీల్లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు పథకం, రైతు రుణమాఫీ, రూ.500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల మేర ఉచిత విద్యుత్,ఆరోగ్య శ్రీ పరిధి పెంపు లాంటి కీలక పథకాలను అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.రాష్ట్ర ప్రజలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న రైతు భరోసాతో పాటు ఆసరా పింఛను పథకాలపై కీలక నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది.అయితే.. గత ప్రభుత్వంలో వృద్ధులు, వితంతువులు, బీడీ కార్మికులకు రూ.2 వేలు, దివ్యాంగులకు రూ.4 వేల చొప్పున పెన్షన్ అందిచగా.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే.. 2 వేలు ఉన్న పెన్షన్‌ను రూ.4 వేలకు, రూ.4 వేలుగా ఉన్న దివ్యాంగుల పెన్షన్‌ను రూ.6 వేలకు పెంచుతామని హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తవుతున్నప్పటికీ.. ఇంకా పింఛన్ల పెంపు లేకపోవడంతో ప్రజల్లో కొంత అసంతృప్తి నెలకొంది.

# ప్రభుత్వం పత్తి రైతులకు కింటాకి పదివేల రూపాయలు కేటాయించాలి..


వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బోనకల్లు మండల మాజీ అధ్యక్షులు ఇరుగు జానేష్..
ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి. మంద అశోక్



జిల్లాలోని పత్తి రైతులకు గిట్టుబాటు ధర లేక అప్పుల పాలవుతున్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే పత్తి రైతులకు క్వింటాలకు పదివేల రూపాయలు సిసిఐ ద్వారా కొనుగోలు చేయాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బోనకల్ మండల మాజీ అధ్యక్షులు ఇరుగు జానేష్ ప్రభుత్వాన్ని కోరారు. ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ పండించిన పంటకు గిట్టుబాటు ధర లేకపోవడం వల్ల అప్పుల ఊబిలో కూరుకు పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం దళారి వ్యాపారస్తులను గ్రామాలలో పత్తి కొనుగోలు చేయకుండా లైసెన్స్ దారులు మాత్రమే రైతుల దగ్గర పత్తి కొనుగోలు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. దళారి వ్యాపారస్తులు విచ్చలవిడిగా అప్పుల పాలై రైతుల దగ్గర నేరుగా ఇంటికి వెళ్లి మీరు డబ్బులు అవసరం ఉన్నాయి, కాబట్టి మేము నగదు చెల్లిస్తాం అని వారిని ఒప్పించి పత్తిని తక్కువ రేటుకు కొనుగోలు చేసి, పత్తి మిల్లుల దగ్గర అధిక రేట్లకు విక్రయించే విధంగా దళారీ వ్యాపారస్తులు విచ్చలవిడిగా కొనసాగుతున్నాయని ఆయన అన్నారు. అగ్రికల్చర్ అధికారులు తక్షణమే లైసెన్స్ ఉన్నవారు మాత్రమే నాణ్యమైన ధరలతో రైతుల దగ్గర పత్తి కొనుగోలు చేయాలి లేదా దళారి వ్యాపారస్తులు ఎవరైనా పత్తి కొనుగోలు చేస్తే కఠిన శిక్ష విధించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కాబట్టి పెరిగిన కూలి రేట్లకు మందులకు అనుగుణంగా పత్తి రైతులకు మిర్చి రైతులకు గిట్టుబాటు ధర కల్పించి అన్నదాతలకు ఆదర్శమైన ప్రజా ప్రభుత్వం అనే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. దళారి వ్యాపారస్తులను కట్టడి చేయకపోతే విచ్చలవిడిగా చెలరేగిపోయి తక్కువ ధరకు రైతులతో కొనుగోలు చేస్తే రైతులు ఇంకా అప్పులో కోరుకుపోయి ఆత్మహత్యలే శరణమని నిర్ణయించుకుంటారని ఆయన అన్నారు. కాబట్టి తక్షణమే రైతులు దళారి వ్యాపారస్తులపైన కఠినమైన చర్యలు తీసుకొని రైతులకు గిట్టుబాటు ధర కల్పించే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# కలకోట నుంచి మోటమర్రి రహదారికి శాశ్వత మరమ్మతులు చేపట్టాలి.

ప్రజావాణిలో ప్రత్యేక అధికారులను కోరిన సిపిఐ నాయకులు.
ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి..మంద అశోక్




బోనకల్ మండలం కలకోట నుంచి మోటమర్రి రహదారికి శాశ్వత మరమ్మతులు చేపట్టాలని ప్రజావాణిలో ప్రత్యేక అధికారులను సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలకోట నుంచి రాయన్నపేట రోడ్డు వరకు కొంత మాత్రమే బాగున్నప్పటికీ రాయన్నపేట నుంచి మోటమర్రి వరకు రోడ్డు మాత్రం అత్యంత ప్రమాదకరంగా మారిదని అన్నారు. కనీసం ద్విచక్ర వాహనాలు కూడా వెళ్లలేని పరిస్థితి నెలకొందని అన్నారు. రోడ్డు మొత్తం ఎగుడుదిగుడుగా పెద్దపెద్ద గుంతల పడి ప్రమాదకరంగా తయారై నిత్యం ప్రయాణికులు ప్రమాదాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల జెసిబి ద్వారా ఎగుడు దిగుడుగా ఉన్న రోడ్డును, పెద్దపెద్ద గుంతలను చదును చేశారని, అయినప్పటికీ రైల్వే పనుల్లో భాగంగా భారీ వాహనాలు తిరిగి మరల గుంతలు ఏర్పడ్డాయని అన్నారు. ఇప్పటికైనా ఆర్ అండ్ బి అధికారులు, ప్రజావాణి ప్రత్యేక అధికారులు దృష్టి సారించి శాశ్వత మరమ్మతులు చేపట్టాలని ప్రజావాణిలో కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి ఆకెన పవన్ మరియు వివిధ హెూ దాల్లో ఉన్న పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# వికలాంగుల పెన్షన్ 6000లకు పెంచాలి.కొత్త పెన్షన్స్ మంజూరు చేయాలి

వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా కొనసాగించాలి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కు నారాయణ్ రెడ్డి వినతిపత్రం అందజేత ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో








రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ్ రెడ్డి గారికి వికలాంగుల సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అశాన్నగారి భుజంగరెడ్డు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో వికలాంగుల పెన్షన్ 6000లకు పెంచుతామని, వృద్ధులు, వితంతువుల పెన్షన్ 4000లకు పెంచుతామని హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తుచేశారు.అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 నెలలు గడిచినా హామీలు అమలు చేయకపోవడం విచారకరమని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ పెంపు విషయంలో కాలయాపన చేయడం వికలాంగుల పట్ల అసమంజసమైన తీరు అని పేర్కొన్నారు. వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా కొనసాగించి, కొత్తగా పెన్షన్ పొందదలచిన వారికి మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జే స్వరాజ్య పార్టీ బర్ల ఆంజనేయులు, డీస్పీ పార్టీ రవిందర్, వికలాంగుల సంఘం ఎన్పిఆర్డి మద్దతు ప్రకటించారు.జిల్లా ప్రధాన కార్యదర్శి జేర్కోని రాజు, జిల్లా ఉపాధ్యక్షుడు చేగురి శేఖర్ గౌడ్, ఇబ్రహీంపట్నం మున్సిపల్ అధ్యక్షురాలు తాళ్ల నిర్మల, బాలమణి నర్సింహులు, రవిందర్, రఘువీర్, మల్లేష్, జంగయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.వికలాంగుల న్యాయమైన హక్కుల సాధన కోసం పెన్షన్ పెంపు, నూతన పెన్షన్ మంజూరు, ప్రత్యేక సంక్షేమ శాఖకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

# ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో వేగం పెంచాలి.

హౌసింగ్ సెక్రెటరీ జ్యోతి బుద్ధ ప్రకాష్. ప్రజా గొంతుక (మెదక్ ప్రతి నిది):





ఇందిరమ్మ ఇండ్ల సర్వే పైలెట్ ప్రాజెక్టు ను పరిశీలించిన హౌసింగ్ సెక్రెటరీ జ్యోతి బుద్ధ ప్రకాష్,సోమవారం హవేలీ ఘన్పూర్ మండలం లింగసాన్ పల్లి గ్రామంలో,నర్సాపూర్ పట్టణంలోని 5వ వార్డులో ఇందిరమ్మండ్ల సర్వే తీరును కలెక్టర్ రాహుల్ రాజ్ తో హౌసింగ్ సెక్రటరీ జ్యోతి బుద్ధ ప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా హౌసింగ్ సెక్రెటరీ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మక ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో వేగం పెంచాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో తెలంగాణ రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టు కింద మెదక్ జిల్లా లోని హవేలీ ఘన్పూర్ మండలం లింగ్ సాన్ పల్లి , నర్సాపూర్ పట్టణంలోని 5 వ వార్డులో ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా సర్వే తీరును అడిగి తెలుసుకున్నారు,లింగ్ సాన్ పల్లి గ్రామం, నర్సాపూర్ మున్సిపాలిటీలో వార్డ్ నెంబర్-05 లో ఇందిరమ్మ ఇండ్ల సర్వే వేగం పెంచాలని,తెలంగాణలో ఇండ్లు లేని నిరుపేదలకు తొలిదశలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు,ఈ కార్యక్రమంలో ఈఈపిఆర్ నరసింహులు , ఎంపీడీవో రవీశ్వర్ గౌడ్, తాహసిల్దార్ సింధూ రేణుక సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి అవార్డు అందుకున్న ప్రాణదాత కటుకం గణేష్

ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల




డాక్టర్ ఎ.పి.జె. అబ్దుల్ కలామ్ 93 వ జయంతి మరియు సర్దార్ వల్లభాయ్ పటేల్ 149 వ జయంతి పురస్కరించుకొని అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఆదివారం హైదారాబాద్ లోని రవీంద్ర భారతిలో నిర్వహించిన డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం లెజెండరీ-2024 కార్యక్రమంలో భాగంగా కోరుట్ల పట్టణానికి చెందిన ప్రముఖ సామాజిక, సంఘ సేవకుడు, రక్తదాన సంధాన కర్త, ప్రాణదాత కటుకం గణేష్ ను డా.ఎ.పి.జె అబ్దుల్ కలాం లెజెండరీ 2024 అవార్డు ను అందించి సత్కరించారు.ఈ సందర్భంగా నిర్వహించిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో సంస్థ ఫౌండర్ ప్రెసిడెంట్ డాక్టర్ %బా%.సరోజనమ్మతో పాటు సినీ నటుడు నరేన్ తేజ్ పలువురు ముఖ్య అతిథులుగా విచ్చేసి మాట్లాడుతూ ఉమ్మడి ఉత్తర తెలంగాణ జిల్లాలలో రక్తదానం పై కటుకం గణేష్ యువతలో విస్తృత అవగాహన కల్పించి, వేలాది మంది రక్తదాతలను స్వచ్ఛంధ రక్తదాతలుగా తయారు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని, గణేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాలు, స్వచ్ఛంధ రక్తదాతలచే రక్తదాన సంధాన కర్తగా నిర్వహించిన పాత్ర స్ఫూర్తిదాయకంగా నిలిచాయని వారు పేర్కొన్నారు. ఇదివరకే పలు రాష్ట్ర స్థాయి అవార్డులు పొందిన గణేష్ కు అబ్దుల్ కలాం లెజెండరీ అవార్డు అందించడం తమ సంస్థకు గర్వకారణంగా నిలుస్తుందన్నారు. గణేష్ ఆధ్వర్యంలో మరిన్ని సమాజహిత కార్యక్రమాలు నిర్వహించే విధంగా ఆయనకు తమ లాంటి స్వచ్ఛంధ సంస్థలు వెన్నుదన్నుగా ఉంటాయని వారు తెలిపారు.అనంతరం అవార్డు గ్రహీత కటుకం గణేష్ మాట్లాడుతూ తన సేవలను గుర్తింపుగా అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ వారు డా..ఎ.పి.జె అబ్దుల్ కలాం లెజెండరీ-2024 అవార్డు కు ఎంపిక చేసి అవార్డును ప్రధానం చేయడం సంతృప్తిని అందించిందని, రక్తదానం పై తాను మరిన్ని విస్తృత కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రణాళికను రూపొందించుకున్నానని, తనకు సహకరిస్తున్న స్వచ్ఛంధ రక్తదాతలకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఆయన అన్నారు.

# పేదలకు ఈ ఐదు పథకాలు ఉచితంగా ఇవ్వండి చాలు - ధర్మ సమాజ్ పార్టీ డిమాండ్

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి:




వరంగల్ జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న ధర్మ సమాజ్ పార్టీ వరంగల్ జిల్లా కమిటీ... ధర్నా అనంతరం కలెక్టరేట్ గ్రీవెన్స్ సెల్ లో కలెక్టర్ సత్య శారదా దేవి గారికి వినతి పత్రం సమర్పించిన అనంతరం వరంగల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కేడల ప్రసాద్ గారు మాట్లాడుతూ ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు రాష్ట్రంలోని పేదలందరికీ ఉచిత విద్య, ఉచిత వైద్యం, ఉపాధి, ఒక ఎకరం సాగు భూమి, నాలుగు గదుల పక్కా ఇల్లు అంద చేయాలని ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్ కార్యాలయాలను ముట్టడి చేసి, కార్యాలయాల ముందు ధర్నా చేయడం జరిగిందని అన్నారు... ఒక వేళ కాంగ్రెస్ ప్రభుత్వం పై అయిదు పథకాలను అమలు చేయకపోతే మున్ముందు ఆమరణ దీక్షలకు పూనుకుంటామని ప్రసాద్ హెచ్చరించారు. ఈ ధర్నాకు ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మేకల సుమన్ గారు హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో వందల సంక్షేమ పథకాలు అమలు చేసే బదులు అర్హులైన పేదలకు పై ఐదు పథకాలు ఉచితంగా అందచేస్తే రాష్ట్ర%శీ% సుభిక్షంగా ఉంటుందని అన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మేకల సుమన్, జిల్లా అధ్యక్షులు డాక్టర్ కేడల ప్రసాద్ పటేల్ తో పాటు డిఎస్పీ వర్ధన్న పేట మండల కన్వీనర్ రొడ్డా మురళీ కృష్ణ, నర్సంపేట మండల కన్వీనర్ సంగాల శివ కృష్ణ, గీసుకొండ మండల కన్వీనర్ సిలువేరు రవి, చిన్నారావు పేట మండల కన్వీనర్ అలువాల శ్రీనివాస్, ధర్మ టీచర్స్ యూనియన్ జిల్లా ఇన్చార్జి ఠాగూర్ మహారాజ్, మంతెన బాబు రావు, బరిగెల సురేష్, మాదాసి ప్రవీణ్, డి ఎస్పీ యువజన నాయకుడు రణధీర్, దీక్షిత్ తదితరులు ఉన్నారు.

# మీకోసం మేమున్నాం టీం ద్వారా దొడ్డి తాతారావు కు ఘన సన్మానం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం1990 లో ఉపాధ్యాయ వృత్తిలో చేరి, పి.ఆర్.టి.యు ఉపాధ్యాయ సంఘానికి మండల జిల్లా రాష్ట్ర నాయకత్వం వహించి, ఉపాధ్యాయులకు అండగా ఉంటూ వారి సమస్యలను పరిష్కరించి ఉపాధ్యాయుల అభిమానాన్ని పొందారు. పాఠశాలలో పనిచేస్తూ విద్యార్థులకు నోట్ పుస్తకాలు,పెన్నులు,బ్యాగులు ఉచితంగా ఇస్తూ, పనిచేసిన ప్రతీచోటా తల్లిదండ్రుల మరియు విద్యార్థుల ప్రేమ - అభిమానలను పొంది,అనేక మన్ననలు పొందారు. ప్రతిస్పందన సేవ ఎడ్యుకేషన్ సొసైటీ లో 17 సంవత్సరాల నుంచి తనకు తోచిన సహాయంతో విద్యార్థులకు సహాయ సహకారాలు అందిస్తున్నారు. మీకోసం మేమున్నాం కమిటీలో ఉపాద్యక్షులుగా,కార్యనిర్వాహక సభ్యులుగా ఉంటూ అనేక సంవత్సరాలుగా తనకు చేతనైన సహాయం చేస్తున్నారుఆపదంటే ఆదుకునే మంచి వ్యక్తి. రిటైర్డ్ అయిన తర్వాత బిఆర్ యస్ పార్టీలో 2020 లో చేరి,నిరంతరం పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ,బిఆర్ఎస్ పార్టీ చర్ల మండల కన్వీనర్ గా నియమితులైన సందర్భంగా మా కమిటీ సభ్యునికి సంస్థ చైర్మన్ లయన్ నీలి ప్రకాష్ చేతుల మీదుగా,సంస్థ సభ్యులచే ఘనంగా సత్కరించడం జరిగింది.ఇంకా అనేక పెద్ద పదవులు పొంది,ప్రజలకు మరెన్నో సేవలు అందించాలని కోరుకుంటూన్నట్లు చైర్మన్ కోరారు.

# హుజూరాబాద్ నియోజకవర్గంలో పర్యటించిన మంత్రి పొన్నం ప్రభాకర్..





### హుజూరాబాద్ వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం.. ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్..

ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్

హుజూరాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ గా గూడూరి రాజేశ్వరి స్వామి రెడ్డి, వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి,కమిటీ సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించిన కరీంనగర్ జిల్లా వ్యవసాయ అధికారి ప్రకాశ్.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, హుజూరాబాద్ కాంగ్రెస్ ఇన్చార్జి వొడితల ప్రణవ్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్,జిల్లా కాంగ్రెస్ ముఖ్య నేతలు ఉన్నారు.– నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన హుజూరాబాద్ మార్కెట్ కమిటీ కి శుభాకాంక్షలు..ప్రతిదీ రాజకీయంగా ఆలోచిస్తే ప్రజాస్వామ్యం మనుగడకే ప్రమాదం ఉంటుంది..చరిత్ర లో రైతుల గురించి ఏమైనా నిర్ణయం తీసుకున్నారంటే గతంలో కాంగ్రెస్ ప్రభుత్వమే ఇపుడు కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే..మొన్నటి వరకు పంట అంత కాళేశ్వరం వల్లే అన్నారు..కాళేశ్వరం లేకున్నా ఎల్లంపల్లి నుండి పొదుపుగా నీరు వాడుకొని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కూడా రాని పంట ఇపుడు వచ్చింది. ప్రకృతి సహకరించింది..రైతుల ధాన్య తీసుకొని రైస్ మిల్లర్లు 20 వేల కోట్లు ప్రభుత్వ సొమ్ము వారి దగ్గర ఉంది..20 వేల కోట్లు బకాయిలు చెల్లించాలని చెప్పాం..జీరో బ్యాలెన్స్ ఉన్న వారు రైస్ మిల్లర్ల దగ్గరకు ధాన్యం పోతుంది..డీఫాల్టర్ లు ఉన్నారు.. ఇంకా ఎవరైనా ఉంటే ప్రభుత్వం తో మాట్లాడి బకాయిలు చెల్లించాలి..కల్లల వద్దకు వచ్చి ఇష్టం వచ్చినట్టు మాట్లాడారు..సన్న వడ్ల కి 500 బోనస్ ఇస్తున్నాం..రాష్ట్రంలో ఎవరికైనా రాకపోతే చెప్పండి.గతంలో లక్ష రూపాయలు రుణమాఫీ కావడానికి ఎన్ని దఫాలు పట్టింది..మాట మీద నిలబడి 2 లక్షల రైతుల రుణమాఫీ చేశాం..ఎవరికైనా రుణమాఫీ కాకపోతే వ్యవసాయ అధికారుల కుటుంబ నిర్ధారణ జరుగుతుందిప్రభుత్వం సమాచారం సేకరిస్తుంది..వీలైనంత తొందరలో వారికి 2 లక్షల లోపు ఉన్న వారి రుణమాఫీ పూర్తవుతుంది..2 లక్షల పైన ఉన్న వారికి కూడా రుణమాఫీ చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది..పైన ఉన్న డబ్బులు చెల్లించాలని వెంటనే 2 లక్షలు మీ ఖాతాలో జమ చేస్తామని మీ గ్రామాల్లో చెప్పండి.రైతు భరోసా కూడా ఇస్తాం..మంత్రి వర్గ సబ్ కమిటీ జిల్లాల్లో పర్యటనలు చేసింది..ప్రజల అభిప్రాయాలు సేకరించింది..ప్రభుత్వం రైతు భరోసా పై ఒక నిర్ణయం తీసుకుంది..త్వరలోనే రైతు భరోసా కూడా ఇస్తాం.టీఆర్ఎస్ ను బి ఆర్ ఎస్ గా మార్చి మహారాష్ట్ర కి వందల కార్లలో పోయి కనీసం పోటీ కూడా చేయకపోతిరి..కాంగ్రెస్ ఓడిపోయింది అంటున్నారు..కాంగ్రెస్ ఓడిపోయింది అని సంతుషమా.మహరాష్ట్ర ఎన్నికల్లో బీజేపీ గెలిచింది అని సంతోష పడుతున్నారా...? కాంగ్రెస్ ఓడిందని సంతోష పడుతున్నారా...? బి ఆర్ ఎస్ నేతలు స్పష్టం చేయాలి.డిల్లీలో దోస్తీ గల్లీలో కుస్తీ లాగ వ్యవహరిస్తున్నారు..పార్లమెంటు ఎన్నికల్లో వారికి అండగా అందుకే ఒక్క సీటు కూడా సాధించలేకపోయారు..ఇప్పటి వరకు ఆర్టీసీ లో 110 కోట్ల మంది మహిళలు ఉచితంగా ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేశారు..3720 కోట్ల విలువైన ప్రయాణం చేశారు..10 లక్షల ఆరోగ్య శ్రీ,200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 కి గ్యాస్ అందిస్తున్నాం..ఎవరికైనా రాకపోతే అధికారులకు పిర్యాదు చేయండి..నియోజకవర్గానికి 3500 ఇళ్లు మంజూరు చేశాం.. నీరు పేదలకు మొదటి దశలో వస్తాయి..10 సంవత్సరాలుగా రేషన్ కార్డులు లేవు..త్వరలోనే రేషన్ కార్డులు వస్తాయి.కుల గణన సర్వే జరుగుతుంది..దేశంలోనే పెద్ద మార్పుకు స్వీకారం చేయబోతుంది..రాహుల్ గాంధీ చెప్పినట్టు ఎవరేంతో వారికంత న్యాయం జరుగుతుంది.దేశానికి కుల గణన సర్వే దిక్సూచిగా మారుతుంది.ఇంకా ఎవరైనా సర్వే లో సమాచారం ఇవ్వకపోతే ఇవ్వండి.ప్రజా పాలన లో మంత్రులు ఎమ్మెల్యేలను ప్రజలు స్వేచ్ఛగా కలవగలుగుతున్నారు..ప్రభుత్వం ఏర్పడిన వెంటనే చూస్తే గల్లా ఖాళీ ఉంది..ఆర్థిక ఇబ్బందులు ఉన్న ఒకటో తారీఖు జీతాలు వస్తున్నాయి..11 నెలల్లోనే ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నాం..10 ఏళ్లలో బీజేపీ అమలు చేసిన హామీలు గత ప్రభుత్వం 10 ఏళ్లలో ఏం చేసిందో చూడండి..రేవంత్ రెడ్డి ప్రభుత్వం విప్ ఆధి శ్రీనివాస్,ఎమ్మెల్యేలు కవ్వంపల్లి శ్రీనివాస్ ,మేడిపల్లి సత్యం తో కలిసి వేములవాడ ఆలయ అభివృద్ధి కి సిఎం తో శంఖు స్థాపన చేసుకున్నాం అని అన్నారు.ముంపు ప్రాంతాల కోసం అనేక ఉద్యమాలు చేశాం..అత్తారిల్లు ముంపు ప్రాంతాలను న్యాయం చేస్తామని మరిచారు..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముంపు ప్రాంతాల వారికి 4960 ఇళ్లు మంజూరు చేశారు..వేములవాడ ఆలయానికి నిత్యాన్నదాన సత్రం కోసం 35.25 కోట్లు మంజూరు చేసుకున్నాం..అన్నదానం చేయాలనుకునే వారు సహకరించండి..అవాస్తవాలు ప్రచారం చేయవద్దు..రైతులకు ఎక్కడైనా ఇబ్బంది ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకురండి..రైతు బిడ్డను రైతులకు సంబంధించి అన్ని రకాల అవగాహన ఉన్నాయి..మీ సమస్య పరిష్కారం చేస్తం ప్రభుత్వం ఏర్పడిన తరువాత మాకు తెలవకుండానే కరెంట్ పోతుండే .. కరెంట్ సమస్య అని ప్రతిపక్షాలు రాద్ధాంతం చేశారు..కావాలనే చేసిన అధికారులపై చర్యలు తీసుకుంటే కరెంట్ సెట్ ఐపోయింది..కాంగ్రెస్ పార్టీ లో కష్టపడ్డవారికి న్యాయం జరుగుతుంది.పని చేసిన వారికి గుర్తింపు వస్తుంది..

## 75 ఏళ్ల భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారంగా నిర్వహించాలి:దళిత బహుజన్ ఫ్రంట్

ప్రజా గొంతుక న్యూస్/ వరంగల్ జిల్లా/ప్రతినిధి:



హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ వెంకట్ రెడ్డి గారికి 75 ఏళ్ళ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని,రాజ్యాంగ దినోత్సవాన్ని ఉత్సవంగా నిర్వహించేలా జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాలకు సర్క్యులర్ జారి చేయాలని దళిత బహుజన ఫ్రంట్ (%ఐదీఫ్%)ఆద్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

## దశదిన ఖర్మకు హాజరైన వరంగల్ కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి

ప్రజా గొంతుక న్యూస్/ వరంగల్ జిల్లా/ ప్రతినిధి:



గీసుగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాస్ గారి తండ్రి శంకర్ రావు గారి దశదిన ఖర్మ కార్యక్రమానికి వారి స్వగృహంలో హాజరై వారి చిత్ర పటానికి నివాళులు అర్పించిన వరంగల్ కుడా చైర్మన్ శ్రీ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి అనంతరం అధ్యక్షులు శ్రీనివాస్ గారికి వారి కుటుంబసభ్యులకు ప్రగాడ సానుభూతిని తెలియచేశారు.

## కోరుట్ల సొన్నాయిల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల

కోరుట్ల పట్టణంలో సోమవారం రోజున కోరుట్ల సొన్నాయిల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక జరిగిందని,అధ్యక్షునిగా మహదేవ్ రవి, ఉపాధ్యక్షునిగా మోత్కూరి శ్రీను, ప్రధాన కార్యదర్శిగా చెట్పల్లి హనుమండ్లు, సహాయ కార్యదర్శిగా మహదేవ్ విద్యాసాగర్ కోశాధికారిగా మహదేవ్ చిరంజీవిలు కార్యవర్గ సభ్యులు గా నల్లూరు శ్రీకాంత్, నల్లూరి శ్రీనివాస్, రాజు, గుడి కందుల వెంకటేష్ ,మహాదేవ శ్రీనివాస్, మోత్కూరి హరీష్ ,మోత్కూరి శ్రీకాంత్ ,ముచ్చుకుర్తి జనార్ధన్ ఎన్నికైనట్లు సంఘ సభ్యులు తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన



మాజీ జడ్పిటిసి తాండ్ర విశాలా శ్రావణ్ రెడ్డి,జర్నలిస్టు రమణ గౌడ్

ప్రజా గొంతుక / రంగారెడ్డి జిల్లా బ్యూరో

కేశంపేట మండల కేంద్రానికి చెందిన సిరిగిరి జంబులమ్మ సోమవారం అకాల మరణం చెందారు. ఈ విషాదకర ఘటనపై స్పందించిన మాజీ జెడ్పీటీసీ విశాల శ్రావణ్ రెడ్డి,కేశంపేట మండలానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ గుండ్రాతి రమణ గౌడ్, బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు.మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ,విశాల శ్రావణ్ రెడ్డి రూ. 5000/-గుండ్రాతి రమణ గౌడ్ రూ.5000/- అందజేశారు.బాధిత కుటుంబానికి సానుభూతి వ్యక్తం చేస్తూ, వారి పక్షాన తమ వంతు సహాయంగా నిలిచారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మంచే కృష్ణయ్య, గంజాయి దశరథ్, మారం వెంకటయ్య, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.బాధిత కుటుంబానికి అందించిన ఈ సహాయం, గ్రామస్తుల సానుభూతి మరియు మానవత్వం వెలుగు చూపించింది.

## చిన్నారులను చలిలోకి తీసుకెళ్లొద్దు



వృద్ధులు,చిన్నారులను చలిలోకి తీసుకెళ్లొద్దు డా యం.రాజీవ్,ఎం.డి.పల్మనాలజిస్ట్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :-

చలి తీవ్రత దృష్ట్యా చిన్నారులు బయట తిరగకుండా చూడాలి. ఈ కాలంలో చిన్నారులకు అస్తమా, న్యూమోనియా సమస్యలు ఎక్కువగా వస్తాయి.జలుబు, తీవ్ర జ్వరం, ఆయాసం ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలి. కుటుంబంలో అస్తమా ఎవరికై నా ఉంటే పిల్లలకు సైతం సంక్రమించే అవకాశముంది. చాక్లెట్లు, ఐస్క్రీమ్‌లు, చల్లటి పానీయాలు ఇవ్వకుండా ఉన్ని దుస్తులు, మాస్కులు ధరించేలా చూడాలి. చేతులను ఎప్పటికప్పుడు పరిశుభ్రం చేస్తూ వేడి ఆహారం అందించాలి. ఇళ్ల నుంచి బయటకు వెళ్లకుండా కాపాడుకోవాలి.

## ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి.



మెదక్ ఆర్డిఓ రమాదేవి. ప్రజాగొంతుక న్యూస్ (మెదక్ ప్రతినిధి):

ప్రతి సోమవారం ఆర్డిఓ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని వారి సమస్యలకు పరిష్కారాలు చేసుకోవాలని తెలిపారు. ఆర్డిఓ కార్యాలయంలో, ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు త్వరితగతిన పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు,ఈరోజు ఆర్డీవో కార్యాలయంలో తొమ్మిది దరఖాస్తులు వచ్చాయన్నారు.

ప్రజా గొంతుక

మంగళవారం 26 నవంబర్ 2024

# రీజనల్ రింగ్ రోడ్ నార్త్ సైడ్ అలైన్మెంట్ మార్చండి

ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్



మాజీ ఐటి శాఖ మత్యులు / భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ శాసనసభ సభ్యులు కల్వకుంట్ల తారక రామారావు కు విషయము :రీజినల్ రింగ్ రోడ్డు తెలంగాణ నార్త్ సైడ్ అలైన్మెంట్ మార్చండి.మేము చౌటుప్పల్ భువ, గజ్వేల్ రూరల్ మరియు మున్సిపాలిటీల ట్రిబుల్ ఆర్ భూ నిర్వసిత రైతులం/ హెచ్ఎండిఏ ప్లాట్ల యాజమానులం1.దక్షిణ ప్రాంతంలో అభివృద్ధి కోసం అలైన్మెంట్ ఓఆర్ఆర్ నుండి 40 కిలోమీటర్ల వరకు తీసుకోబడుతుంది. కానీ ఉత్తరం వైపు చౌటుప్పల్ భువనగిరి మరియు గజ్వేల్ వరకు 28 కిలోమీటర్ల వద్ద ట్రిబుల్ ఆర్ అలైన్మెంట్ తీసుకున్నారు.2.రాష్ట్రంలో దక్షిణ భాగాన అన్ని హైవేలు ఓ ఆర్ ఆర్ నుండి 40 కి.మీ పొడగించబడ్డాయి ,కానీ ఉత్తర భాగం మాత్రమే 28 కిలోమీటర్ల వరకు పొడిగించబడినది.3. చౌటుప్పల్ భువనగిరి గజ్వల్ మున్సిపాలిటీల నుండి ట్రిబుల్ ఆర్ అలైన్మెంట్ విస్తరించడం వలన ఈ మూడు మున్సిపాలిటీలు రెండు మూడు భాగాలుగా విభజింపబడుతున్నాయి.4. గతంలో 2017 సంవత్సరంలో ట్రిబుల్ ఆర్ అలైన్మెంట్ ని దివిస్ లేబరేటరీ కంపెనీ బయట నుండి సర్వే చేసినారు కానీ ఇప్పుడు దివిస్ శ్రీని లాబరేటరీ కంపెనీల ఒత్తిడి వలన చౌటుప్పల్ పట్టణం నుండి వేస్తున్నారు . 5.భూసేకరణ చట్టం 2013 ప్రకారం మూడు పంటలు పండే పచ్చడి వ్యవసాయ భూములు మున్సిపాలిటీలో మరియు హెచ్ఎండిఏ పరిధిలోని ప్లాట్లను ఎన్ హేచ్ హైవేల కోసం తీసుకోవడం చట్ట విరుద్ధం ట్రిబుల్ ఆర్ అలైన్మెంట్ ని ఓఆర్ఆర్ నుండి 40 కిలోమీటర్లు మార్చితే మున్సిపాలిటీలు విడిపోకుండా గ్రామీణ ప్రాంతాలు కూడా అభివృద్ధి చెందుతాయి మరియు నష్టపరిహారం కూడా తగ్గుతుంది కాబట్టి మార్చాలి. ఇప్పటికే చాటుపల్లి బోనగిరి మరియు గద్వాల్ ప్రాంత రైతులు ఎన్ హెచ్ హైవేలు విద్యుత్ లైన్ ల కోసం నీటి కాలువల కోసం తమ భూములను కోల్పోయారు ఇప్పుడు ఉన్న కాస్త భూమిని కోల్పోతే రైతులు తమ జీవనోపాధి కోల్పోయి బిచ్చమెత్తుకునే పరిస్థితి ఏర్పడుతుంది చౌటుప్పల్ బోనగిరి గద్వాల్ ప్రాంతాల భూములు బహిరంగ మార్కెట్ ధర ఎకరానికి రెండు నుండి ఐదు కోట్ల ప్లాట్లు గదానికి రెండువేల ఉంటే ప్రభుత్వం కేవలం 10% నష్టపరిహారం ఇస్తాం అంటుంది పై విషయాలన్నీ పరిగణాల్లోకి తీసుకొని నార్త్ సైడ్ అలైన్మెంట్ ని ఓఆర్ఆర్ నుండి 40 కిలోమీటర్ల పై భాగమునకు మార్చాలని మనవి లేని ఎడల బహిరంగ మార్కెట్ వాల్యూ ప్రకారం నష్టపరిహారం మరియు జీవనోపాధి కల్పిస్తూ రైతులను ఒప్పించి రైతుల భూములను తీసుకోవాలని మనవి

## మాదకద్రవ్యాల మత్తులో జీవితాలు పాడు చేసుకోవద్దు

పరకాల ఏసీపీ కిషోర్ కుమార్ ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట నవంబర్ 25




హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు గంజాయి, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పరకాల ఏసీపీ కిషోర్ కుమార్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఏసీపి మాట్లాడుతూ మాదకద్రవ్యాల మత్తులో కళాశాల విద్యార్థిని విద్యార్థులు జీవితాలు పాడు చేసుకోవద్దని కొంతమంది యువత గంజాయి, డ్రగ్స్, బ్రౌన్ షుగర్ తదితర మాదకద్రవ్యాలకు బానిసలై తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని క్షణకాల సంతోషం కోసం నూరేళ్ల జీవితాన్ని దూరం చేసుకుంటున్నారని డ్రగ్స్ వాడడం వలన అనారోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని అందువలన విద్యార్థులు నిషేధిత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేపించారు ఈ కార్యక్రమంలో శాయంపేట ఎస్సై , ఎక్సైజ్ ఎస్సై, కళాశాల ప్రిన్సిపాల్, ఎంపీడీవో, మండల అధికారులు, లెక్చరర్స్, పోలీసులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వాలీబాల్ క్రీడతో శారీరక దృఢత్వం పెరుగుతుంది దేప భాస్కర్ రెడ్డి

ప్రజాగొంతుక ప్రతినిధి మహేశ్వరం



మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం కోళ్ల పడకల్ గ్రామం గ్రామంలో యూత్ కాంగ్రెస్ యువకుల సంగె%శీ% భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో వాలీబాల్ కిట్టు మరియు షటిల్ కిట్టు పంపిణీ చేసిన మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ..యువత క్రీడల్లలో పాల్గొనడం సంతోషకరంగా ఉంది అని అన్నారు.మనిషి జీవితంలో చదువు, సంపాదనతో పాటు శారీరక దృఢత్వం,మానసిక ఉల్లాసం ఎంతో ప్రాముఖ్యత అన్నారు .రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచితే యువతకు మంచి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యదయ్య, జలా కృష్ణ ముదిరాజ్, చేపంగి.జంగయ్య,సత్యం,కట్టెల.రాజశేఖర్,రాజు,ప్రశాంత్,మల్లేష్,శ్రీకాంత్,మున్న,బన్నీ మరియు తదితరులు పాల్గొన్నారు..

## మావోయిస్టు ప్రభావిత ప్రాంతం లో నిత్యావసర సరుకుల పంపిణీ

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:



వరద, మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల ప్రజలకు దుమ్ముగూడెం పోలీసుల ఆధ్వర్యంలో సోమవారం నిత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్,ఓఎస్డి సాయి మనోహర్ ఆదేశాలతో డిఎస్పీ రవీందర్ రెడ్డి సూచనలతో దుమ్ముగూడెం మండలం లోని వరద ప్రభావిత గ్రామాలైన సున్నంబట్టి,కాశి నగరం గ్రామస్తులకు, ముల్కనపల్లి,మానగట్ట,గద్దేమడుగు మావోయిస్టు ప్రభావిత గ్రామస్తులకు 141 బెటాలియన్. సిఆర్పిఎఫ్ అధికార్ల సమక్షంలో నెస్టీ కంపెనీ, జెసిఐ స్వచ్ఛ%శీ%ద సంస్థల సహకారంతో 375 కుటుంబాలకి దుమ్ముగూడెం పోలీసులు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో నెస్టీ ఇండియా మరియు జె.సి.ఐ ఇండియా ల కార్పొరేట్ సామాజిక బాధ్యత కనెక్ట్ ప్రాజెక్టులో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నెస్టే ఇండియా కంపెనీ మేనేజర్ వర్సిన్ అహ్మద్ జె సి ఐ ఇండియా స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు 141 బెటాలియన్ సిఆర్పిఎఫ్ కమాండెంట్ రేవతిఅర్జున్, దుమ్ముగూడెం సీఐ బి. అశోక్, ఎస్సైలు టి. వెంకటప్పయ్య, పి. గణేష్, దుమ్ముగూడెం పోలీస్ సిబ్బంది పాల్గొనగా, ఈ కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన నెస్లే ఇండియా జెసిఐ ఇండియా కంపెనీల ప్రతినిధుల్ని దుమ్ముగూడెం పోలీసులు ప్రత్యేకంగా అభినందించారు.

## మాలల సింహగర్జన కు తరలిరండి




మాలల సింహగర్జన వాల్ పోస్టర్ విడుదల
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

డిసెంబర్ 1 తేదిన హైద్రాబాద్ లో ఫరేడ్ గ్రౌండ్ లో మాల మహానాడు,ఎస్సి వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి,ఆధ్వర్యంలో మాలల సింహగర్జన భారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుంది.భారీ బహిరంగ సభకు వేలాదిగా ప్రజలు తరలి వచ్చి విజయవంతం చేయాలని అచ్చంపేట డివిజన్ ఎస్సి వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి అధ్యక్షుడు పి శ్రీశైలం పిలుపు నిచ్చారు.సోమవారం మాలల ముఖ్య కార్యకర్తల సమావేశం వంగూర్,మండల పరిధిలోని చౌదరి పల్లి మాజీ సర్పంచు తిర్మలేస్ ఇంటి దగ్గర నిర్వహించడం జరిగిందన్నారు. సింహగర్జన వాల్ పోస్టర్ ను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర నాయకులు కుంద మల్లికార్జున్,ఎనుపోతుల అనిల్, మందరీ ప్రభాకర్,అంతయ్య, దొడ్డివిష్ణు,ఎర్ర తిరుమలేష్,సాల్వధి నందు,ముద్దమల పాండు, కాలే చెన్నయ్య,దొడ్డి భగవంతు,నారాయణ పుల్లయ్య,పెరుముల శివ,పున్నం శ్రీశాలం, బీరం శ్యామ్ సుందర్, నారాయణ తదితరలు పాల్గొన్నారు.

## గోల్డ్ మెడల్ సాధించిన కరాటే విద్యార్థులను అభినందించిన 42 వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్

ప్రజా గొంతుక న్యూస్/ వరంగల్ జిల్లా/ ప్రతినిధి:

గోవాలో జరిగిన కరాటే జాతీయ టోర్నమెంట్లో మన రంగశాయిపేటకు చెందిన ఇద్దరు విద్యార్థులు గోల్డ్ మెడల్స్ సాధించడం అభినందనీయమని 42 వడివిజన్ కార్పొరేటర్ "గుండు చందన పూర్ణచందర్" అన్నారు.ఈ నవంబర్ నెల 7వ తేదీ నుండి 10వ తేదీ వరకు గోవాలో నిర్వహించిన జాతీయస్థాయి కరాటే టోర్నమెంట్లో రంగశాయిపేట లోని పరమేశ్వర కరాటే అకాడమీకి చెందిన తండ విస్రిత, తాటికొండ సంజయ్ సచిన్ అనే ఇద్దరు కరాటే విద్యార్థులు గోల్డ్ మెడల్స్ సాధించినందున సోమవారం రోజున 42 వడివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ ఆ ఇద్దరు విద్యార్థులను శాలువాలతో సత్కరించి అభినందించినారు.ఈ సందర్భంగా గుండు చందన పూర్ణచందర్ మాట్లాడుతూ మానసిక ప్రశాంతతకు మరియు సెల్ఫ్ డిఫెన్స్ కు కరాటే విద్య ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. రంగశాయిపేట ప్రాంతంలో పాఠశాల స్థాయి కరాటే విద్యార్థులు చాలామంది శిక్షణ పొందుతున్నారని వారిని వివిధ టోర్నమెంట్లలో పాల్గొనే విధంగా విద్యార్థుల తల్లిదండ్రులు మరియు కరాటే శిక్షకులు ప్రోత్సహించాలని కోరారు. ఇటీవల గోవాలో జరిగిన జాతీయస్థాయి కరాటే టోర్నమెంట్లో 5 నుండి 13 సం.ల బాలికల ఏజ్ గ్రూపు బ్లాక్ బెల్ట్ విభాగంలో తండ విస్రీత గోల్డ్ మెడల్ ను సాధించిందని, బాలుర గ్రీన్ బెల్ట్ విభాగంలో తాటికొండ సంజయ్ సచిన్ గోల్డ్ మెడల్ ను సాధించారని గుండు చందన పూర్ణచందర్ తెలిపారు.గోల్డ్ మెడల్స్ సాధించిన ఇద్దరు విద్యార్థులకు మరియు వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేస్తూ, వీరికి కరాటేలో శిక్షణను ఇచ్చిన కోచ్ లు కరాటే మాస్టర్ తూమల పరమేశ్వర్, రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ చీకటి చిన్న సమ్మయ్య గార్లకు ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు.









## నేరెళ్ళ శారదా గౌడ్ ని కలిసిన బీసీ నాయకులు

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :



రాష్ట్ర ప్రభుత్వంచే తెలంగాణా రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ గా నియామకం ఐన నేరెళ్ల శారదా గౌడ్ ని సోమవారం హైద్రాబాద్ లో మహిళా కమిషన్ ఆఫీసులో మర్యాద పూర్వకంగా కలవడం జరిగిందని గీతా కార్మిక కుటుంబంలో జన్మించి కమశిక్షణ అంకిత భావం గల నాయకురాలిగా ఎదిగిన శారద నియామకం జాతికి ఆదర్శనీయం తను మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని మోకుదెబ్బ గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర యూత్ సహాయ కార్యదర్శి ఇళ్ళందుల అంజి బాబు గౌడ్ అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు జాగిరి అంజి గౌడ్,పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం శ్రీనివాస్ గౌడ్.జాతీయ బీసీ సంక్షేమ శాఖ ఓదెల మండల అధ్యక్షులు బంద నిఖిల్ యాదవ్ ,గూడెం మాజీ సర్పంచ్ గోవిందుల ఎల్లస్వామి, అవుల శ్రీనివాస్ లు పాల్గొన్నారు.



## సీతారామచంద్ర స్వామి దేవాలయంలో కోటి దీపోత్సవం

ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్

శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం లో కార్తీకమాస సోమవారం సందర్భంగా గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చౌటుప్పల్ ఆధ్వర్యంలో ట్రినిటీ విద్యాలయాల సంస్థ సౌజన్యంతో సౌజన్యంతో కోటి దీపోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమం ముఖ్యఅతిథిగా పురపాలక చైర్మన్ శ్రీ వెన్ రెడ్డి రాజు సంధ్య దంపతులు పాల్గొన్నారు మరియు గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ జ్ఞాన్ ప్రతిష్టాన్ చైర్మన్ గున్నా రాజేందర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి యానాల ప్రభాకర్ రెడ్డి ట్రినిటీ విద్యాలయాల చైర్మన్ కె వి బి కృష్ణ రావు ప్రిన్సిపల్ డాక్టర్ ఉజ్జిని మంజుల బొబ్బిళ్ళ మురళి , గుర్రం వెంకటేశం, పోలోజు శ్రీనివాస్ చారి, గాంధీ గ్లోబల్ సభ్యులు బొబ్బిళ్ళ సంధ్య, వనం మమత, కీర్తన, జ్యోతి, సింగర్ కొండ శైలజ, పార్శీ నికిత, తూర్పునూరి భవాని, నిమ్మల అందాలు, కాసాని ఐలమ్మ, తదితరులు పాల్గొన్నారు.



# రెస్టారెంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ ప్రతినిధి:

స్టేషన్ ఘనపూర్ మండలం చాగల్ లో నూతనంగా ఏర్పాటు చేసిన విక్రమ్ ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు ముఖ్య అతిథిగా హాజరై రెస్టారెంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు రెస్టారెంట్ యజమాని విక్రమ్ గారికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ రుచికరమైన భోజనాలను అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ పోరాటంతోనే కాంగ్రెస్ వెనక్కి తగ్గింది


బీజేపీ గిరిజన మోర్చా నర్మేట మండల అధ్యక్షుడు కొర్ర సాయినాథ్ నాయక్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :-



బీజేపీ పోరాటంతోనే కొడంగల్ లో నిర్మింప తలపెట్టిన ఫార్మా సిటీ నిర్మాణంపై కాంగ్రెస్ పార్టీ వెనక్కి తగ్గిందని బీజేపీ గిరిజన మోర్చా నర్మేట మండల అధ్యక్షుడు కొర్ర సాయినాథ్ నాయక్ అన్నారు. పేదల పక్షాన పోరాటాలు చేస్తామనే లెఫ్ట్ పార్టీలు,లగచర్లలో రైతుల భూములు లాక్కొని ఫార్మా సిటీ నిర్మించాలని తలపెట్టిన కాంగ్రెస్ పార్టీ నిర్ణయాన్ని లెఫ్ట్ పార్టీ నేతలు ఎందుకు వ్యతిరేకించలేదని అయన ప్రశ్నించారు. ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటున్న సర్కారు మెడలు వంచింది బీజేపీ,లగచర్ల రైతులేనని ఆమె వక్కాణించారు. లగచర్ల,హాకీంపేట పరిసర గ్రామాల రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేసి వారిని బేషరతుగా విడుదల చేయాలన్నారు. ఇండస్ట్రీలో కారిడార్ ను కూడా ప్రభుత్వ భూముల్లోనే ఏర్పాటు చేయాలని,కారిడార్ ఏర్పాటు ముసుగులో రైతుల భూములు లాక్కుంటామంటే తాను చూస్తూ ఊరుకునేది లేదని బీజేపీ గిరిజన మోర్చా నర్మేట మండల అధ్యక్షుడు కొర్ర సాయినాథ్ నాయక్ హెచ్చరించారు.

# రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా కమిటీలు ఏర్పాటుకు రంగం సిద్ధం




మన భూములను మనం కాపాడుకుందాం అసైన్డ్ భూమి సమితి తెలంగాణ వైస్ ప్రెసిడెంట్ చిక్కిరి శ్రీకాంత్ ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 25 చిక్కిరి శ్రీకాంత్

రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి తెలంగాణ అసైన్డ్ భూమికి సంబంధించి తెలంగాణ భూమి సమితి వైస్ ప్రెసిడెంట్ రంగారెడ్డి జిల్లా చిక్కిరి శ్రీకాంత్ మాట్లాడుతూ... నియోజకవర్గాలలో మరియు మండల స్థాయిలలో గ్రామ స్థాయిలలో తెలంగాణ భూమి సమితి కమిటీలు ఏర్పాటు చేయనున్నట్లుగా తెలియజేయడం జరిగింది అలాగే ఎవరైనా సరే అసైన్ భూములలో బాధితులు ఉన్నట్లయితే ఈ యొక్క కమిటీలు వేస్తున్న సందర్భంగా ఇంట్రెస్ట్ ఉన్నవాళ్లు ఎవరైనా సరే ప్రతి ఒక్కరూ తెలంగాణ అసైన్డ్ భూమి సమితి నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరడం జరుగుతుంది సెల్ నెంబర్ 9177877108

# కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు చేసి ఏమీ లేదు.

హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్




రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఏడాది కాలంలో రైతులకు చేసేది ఏమీ లేదని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ధ్వజమెత్తారు. నియోజకవర్గంలో మార్కెట్ కమిటీల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలను కౌశిక్ తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు ఆయన పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఎంతసేపు టిఆర్ఎస్ ప్రభుత్వం అప్పులు చేసింది అని కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతున్నారని, ప్రజల సంక్షేమ కోసం అభివృద్ధి కోసం నాడు ప్రభుత్వం తాపత్రయపడిందని గుర్తు చేశారు. అలాగే ఆస్తులు కూడా ఎన్నో నిర్మించిందని అన్నారు. కాలేశ్వరం ప్రాజెక్టు వల్ల ఉపయోగం లేదు అని మంత్రి పేర్కొనడాన్ని కౌశిక్ ఖండించారు. కాలేశ్వరం ప్రాజెక్టు లేకుంటే లక్షలాది ఎకరాలకు సాగునీరు ఎలా అందుతుందని ప్రశ్నించారు. 6 గ్యారంటీరా పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఒక్క హామీని కూడా అమలు చేయలేదని మండిపడ్డారు. మంత్రి పొన్నం తులం బంగారం, పింఛన్ల పెంపు వంటి వాటి ఊసు ఎందుకు ఎత్తడం లేదని ప్రశ్నించారు. ఏడాది కాంగ్రెస్ పార్టీ నిన్ను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత వచ్చిందని ఆయన స్పష్టం చేశారు. ఒకవైపు రాష్ట్రంలో ప్రజలు ప్రభుత్వంపై పోరాటం చేస్తుంటే మంత్రికి కనిపించడం లేదా? అని అన్నారు. అందరూ రైతులకు రుణమాఫీ కాలేదని కొందరికి మాత్రమే జరిగిందని, దీనిపై గతంలో మంత్రి హరీష్ రావు కూడా సవాల్ చేశారని గుర్తు చేశారు. ఆరోగ్యానికి లో పేర్కొన్న రైతు భరోసా ఇక్కడికి పోయిందని ప్రశ్నించారు. యాసంగిలో నీరందక వేలాది ఎకరాల్లో పంటలు నిండిపోయిన విషయం వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు ఎన్నో ఇబ్బందులు పడ్డారని, తీవ్రంగా నష్టపోయారని అన్నారు. కెసిఆర్ హయాంలో ఇలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రతి గింజలు కొనుగోలు చేశారని, కరోనా కష్టకాలంలోనూ ధాన్యం కొనుగోలు చేశారని గుర్తు చేశారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఒక్క ఎకరంలో కూడా పంట ఎండి పోలేదని 24 గంటల నాణ్యమైన కరెంటు ఇచ్చారని అన్నారు. రైతులను కేసీఆర్ కడుపులో పెట్టుకొని చూసుకున్నారని అన్నారు. రాష్ట్రంలో రైతుల పరిస్థితిని, వ్యవసాయం పరిస్థితిని మార్చింది కేసీఆర్ అని అన్నారు. కెసిఆర్ వల్లే నేడు వ్యవసాయ భూముల ధరలు పెరిగాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతులను ఏనాడు పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. శ్రీరామ్ సాగర్ ద్వారా గతంలో ఎప్పుడు నీళ్లు వస్తాయో ఎప్పుడు రావో తెలియని పరిస్థితి ఉండేదని, కానీ కాలేశ్వరం ప్రాజెక్టు పూర్తయిన తర్వాత రైతులు 3 పంటలు కూడా కొన్నిచోట్ల పండించారని అన్నారు. సాగునీటికి తాగునీటికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిది అని స్పష్టం చేశారు. మహారాష్ట్రలో కాంగ్రెస్ పోయింది అన్న బాధ పొన్నంకు కలుగుతోందని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పదేళ్లు ప్రతిపక్షంగా లేదా? కేవలం అబద్దాలతోనే కదా అధికారంలోకి వచ్చారు అని మండిపడ్డారు. ఇక కాంగ్రెస్ అబద్దాలను నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని ఆయన అన్నారు. ఇకనైనా మంత్రి పొన్నం తప్పుడు ఆరోపణలు ప్రచారం మానుకోవాలని హితవు పలికారు. కాంగ్రెస్ పాలనకు సమాధి కట్టేందుకు రైతులంతా వెహికలతో ఎదురుచూస్తున్నారని కౌశిక్ అన్నారు.




# స్పోర్ట్స్-కరాటే-డో-అసోసియేషన్ సూర్యాపేట జిల్లా కార్యవర్గం ఎన్నిక.

అధ్యక్షులుగా డా.ఎ.రవిబాబు,ఉపాధ్యక్షులుగా షేక్ తాహర్ పాషా

సూర్యాపేట ప్రజా గొంతుక న్యూస్ నవంబర్ 25 :

తెలంగాణ స్పోర్ట్స్- కరాటే- డో-అసోసియేషన్ (టిఎస్ కెడిఎ) రాష్ట్ర అధ్యక్షులు, టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ బి.మహేష్ కుమార్ గౌడ్ ఆదేశానుసారం సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగిన స్పోర్ట్స్ కరాటే డు అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశంలో జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికకు స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్ ఖమ్మం జిల్లా వైస్ చైర్మన్ మొహమ్మద్ గఫూర్ ముఖ్య అతిథిగా హాజరై నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. సూర్యాపేట జిల్లా అధ్యక్షులుగా డాక్టర్ ఎ.రవిబాబు,ఉపాధ్యక్షులుగా షేక్ తాహర్ పాషా,లీగల్ అడ్వైజర్ గా జి.అశోక్,ప్రధాన కార్యదర్శిగా షేక్ సయ్యద్, కోశాధికారిగా షేక్ సయ్యద్ ఖాసీం,జాయింట్ సెక్రటరీగా ఎస్ డి రియాజుద్దీన్,మాధవిలత, ఆర్గనైజింగ్ సెక్రటరీగా రామాంజి రెడ్డి,సైదులు,ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా బి.విజయ్,ముఫ్తీ ఆశ్రార్ లు ఎన్నికయ్యారు. వివిధ మండలానికి చెందిన మాస్టర్స్ ని కమిటి సభ్యులుగా నియమించారు.

# 99 శాతం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పూర్తి... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

పెద్దపల్లి జిల్లాలో నవంబర్ 24 నాటికి 99 శాతం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పూర్తయిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. సోమవారం సర్వే ఎన్యుమరేటర్ లు పెద్దపల్లి కలెక్టర్ క్యాంపు కార్యాలయానికి చేరుకుని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కుటుంబ సర్వే నిర్వహించారు. సర్వే సిబ్బందికి కలెక్టర్ పూర్తిగా సహకరిస్తూ వివరాలను తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లాలో నవంబర్ 24 నాటికి మొత్తం 2 లక్షల 46 వేల 167 ఇండ్ల సర్వే పూర్తయిందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో లక్షా 64 వేల 857 ఇండ్లు (100 శాతం), పట్టణ ప్రాంతాలలో 81, 310(97.37 శాతం) సర్వే పూర్తయిందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో పెండింగ్ సర్వే ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజల నుంచి సేకరించిన సమాచారం పకడ్బందీగా భద్రపర్చాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఆప్యాయంగా పలకరించే హాలియా ఎస్ఐకి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు




ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: షేక్ షాకీర్: నాగార్జున సాగర్ నియోజక వర్గం:నవంబర్:25

నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం అనుముల మండలం హాలియా స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న ఎస్ ఐ సతీష్ రెడ్డి 25 - 11 - 2024రోజున పుట్టినరోజు సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి శాలువా మరియు పూల మొక్కతో జన్మదిన శు భాకాంక్షలు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో యాచారం మాజీ ఎక్స్ ఎంపిటిసి కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాజేందర్ రెడ్డి , మరియు సామాజిక కార్యకర్త లింగాల ప్రభాకర్, పాల్గొనడం జరిగినది

# ప్రజల అర్జీలను త్వరగా పరిష్కరించాలి...జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

ప్రజావాణి అర్జీలను పరిశీలించి త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ లు జే.అరుణశ్రీ, డి.వేణు లతో కలిసి పాల్గొని ప్రజల దరఖాస్తులను స్వీకరించి , సంబంధిత అధికారులకు కేటాయిస్తూ ప్రజల దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి రెవెన్యూ శాఖకు సంబంధించిన 6 దరఖాస్తులు , ఇతర శాఖలకు సంబంధించి 19 దరఖాస్తులు మొత్తం 25 దరఖాస్తు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రక్తసిక్తం అయిన రాజీవ్ రహదారి... నిర్లక్ష్యానికి నిండు ప్రాణం భలి...



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

పెద్దపల్లి జిల్లా పట్టణ పరిధిని పెద్ద కల్వల గ్రామ సమీపంలో నిన్న రహదారి నిర్మాణ మరమ్మత్తుల పేరుతో రహదారి తవ్వి వదిలేసిన రోడ్ ఎలాంటి సూచనలు లేకపోవడంతో ఆదివారం రాత్రి మోటార్ సైకిల్ అదుపుతప్పి పడడం తో వెనుకాల వస్తున్నా లారి ఢీకొనడం వలన 11సం" హర్షవర్ధన్ అక్కడికక్కడే మృతి చెందాడు. వివరాలు కెళ్తే సుల్తానాబాద్ మండల్ కందునూరుపల్లి నివాసి కొప్పుల శంకర్-శైలజ ల ప్రథమ కుమారుడు. వారు పెద్దపల్లి నుంచి కందులూరు పల్లె వెళ్లే క్రమంలో ప్రమాదం జరిగింది.ప్రమాదం జరిగిన వెంటనే లారీ ని వదిలేసి డ్రైవర్ తప్పించుకొని పారిపోయాడు. మృతుని తల్లిదండ్రుల కడుపుకోతకు కారకులు ఎవ్వరు ఈ ప్రమాదానికి కారణం రహదారి అధికారుల నిర్లక్ష్యం కొట్టచ్చినట్లు కనిపిస్తున్నదని వాహన దారులు, స్థానిక ప్రజలు వాపోయారు.

## ఏసీబీ వలకు చిక్కిన అవినీతి చేప... లంచం తీసుకుంటూ పట్టుబడ్డ ఏఈ

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :



సోమవారం ఉదయం ఎస్ఆర్సీ నీటి పారుదల శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ నర్సింగరావును ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. రోడ్డుపైనే ఓ వ్యక్తి నుంచి లంచం డబ్బులు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు దాడులు చేశారు. 20వేల రూపాయలు తీసుకుంటుండగా ..కాంట్రాక్టర్ చేసిన ఓ పని నిమిత్తం బిల్లు ఎంబి రికార్డు చేయడం కోసం ఏఈ నర్సింగరావు లంచం డిమాండ్ చేశారు. దీంతో తమ్మడ బోయిన శ్రీనివాస్ యాదవ్ అనే కాంట్రాక్టర్ ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. రోడ్డుపైనే ఏఈకి కాంట్రాక్టర్ తమ్మడ బోయిన శ్రీనివాస్ యాదవ్ 20వేల రూపాయలు అందజేశారు. అక్కడే మాటు వేసిన ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి ఆధ్వర్యంలో సిబ్బంది దాడి చేసి పట్టుకున్నారు. అలాగేనీటిపారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆఫీసుకు ఆయన్ని తీసుకువచ్చి విచారిస్తున్నారు. కార్యాలయంలో రికార్డులను పరిశీలిస్తున్నారు.

## శ్రీ అన్నపూర్ణ సహిత విశ్వనాధ దేవాలయంలో

ప్రధాన అర్చకులు వలివేటి వీరభద్ర శర్మ ఆధ్వర్యంలో నాలుగో చివరి సోమవారం సందర్భంగా ఘనంగా కార్తీక పూజలు

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:



పరమశివుని కి కార్తీకమాసంలో పూజలను చేయడం ద్వారా భక్తులకు మహా శివుని ఆశీస్సులు లభిస్తాయని శ్రీ అన్నపూర్ణ సహిత విశ్వనాథ దేవాలయం ప్రధాన అర్చకులు ఉమ్మడి నల్లగొండ జిల్లా అర్చక సంఘం అధ్యక్షులు వలివేటి వీరభద్ర శర్మ సోమవారం తెలిపారు. కార్తీకమాసం నాలుగోచివరి సోమవారం సందర్భంగా శివాలయానికి తెల్లవారుజామున నుంచే భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శివలింగానికి పూలమాలతో అలంకరణ చేసి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. హరహర మహాదేవ శంభో శంకర అంటూ శివనామస్మరణతో అధిక సంఖ్యలో పాల్గొని భక్తులు పారవశ్యాన్ని చాటారు. కార్తీక మాసంలో ప్రతిరోజు సాయంత్రం ఆకాశ దీపాన్ని వెలిగిస్తామని చెప్పారు. పరమ శివునికి పూజలు చేయడం ద్వారా ప్రజలు కోరిన కోరికలు తీరి, కష్టాలు తొలగిపోతాయని అన్నారు. ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని కలిగి ఉండాలని ఆకాంక్షించారు. నాలుగో చివరి సోమవారం కావడంతో కార్తీకమాసం శుభప్రదమైందని శివుని ఆశీస్సులు లభిస్తాయని భక్తులు అధిక సంఖ్యలో పోటెత్తారు. ఈ పూజా కార్యక్రమంలో సహాయ అర్చకులు సాగర శర్మ, ఆలయ సిబ్బంది సతీష్ పాల్గొన్నారు

## రాష్ట్రంలో రూ.938కే విద్యుత్ మీటరు నెలాఖరుతో ముగియనున్న గడువు

41 వ డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్,వరంగల్ తూర్పు నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే కొత్తగట్టు రవి(స్టాలిన్)

ప్రజా గొంతుక న్యూస్/ వరంగల్ జిల్లా/ ప్రతినిధి:





వరంగల్ తూర్పులోని స్వాతంత్ర అభ్యర్థి 41వ డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్,వరంగల్ తూర్పు ఎమ్మెల్యే కాంటెస్టెడ్ కొత్తగట్టు రవి(స్టాలిన్) మాట్లాడుతూ రాష్ట్రంలో ఈ నెలాఖరు నాటికి 938 రూపాయలకే విద్యుత్ మీటరు ఏర్పాటు చేసుకునే గడువు ముగియనుంది.రాష్ట్ర ప్రభుత్వం రెండు నెలల క్రితం దారిద్ర్య రేఖకు దిగువున ఉన్న వారికి ఈ పథకం అమలుకు శ్రీకారం చుట్టింది.ప్రస్తుతం ఉన్న భవనంలో మరో అంతస్తు నిర్మించుకున్నా,అదనంగా మరో విద్యుత్ మీటరు కావాలన్నా ఇప్పటి వరకూ దారిద్ర్య రేఖకు దిగువున ఉన్న కుటుంబాల వారు 1,518 రూపాయలు చెల్లించేవారు.అయితే పేదలకు ఇది భారం అవుతుంని భావించిన ప్రభుత్వం అటువంటి కుటుంబాలకు సంబంధించిన గృహాలకు ఈ స్వల్ప మొత్తానికే మీటరును సమకూర్చుతోంది.వాస్తవానికి ఈ గడువు నెల క్రితమే ముగిసినా, ప్రభుత్వం దీన్ని ఈ నెలాఖరు వరకూ పొడిగింది.అయితే దీనిపై విద్యుత్ శాఖ అధికారులు వినియోగదారుల్లో విస్తృతంగా ప్రచారం చేయక పోవడంతో ఈ పథకం ఉన్నట్లే అత్యధిక శాతం మంది పేద వర్గాలకు తెలియని పరిస్థితి ఏర్పడింది ఈ పథకాన్ని పేద ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని అని అన్నారు.

## కేటీఆర్ కు ఘన స్వాగతం

**ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్**



మహబూబాబాద్ గిరిజన మహాధర్నకు బయలుదేరిన బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, కేటీఆర్ కు మార్గమధ్యలో యాదాద్రి జిల్లా.చౌటుప్పల్ బస్ స్టాండ్ వద్ద ఘనంగా స్వాగతం పలికిన మునుగోడు మాజీ ఎమ్మెల్యే కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి. కేటీఆర్ వస్తున్నాడు అనే విషయాన్ని ముందుగానే తెలుసుకున్న బిఆరెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున వివిధ గ్రామాల నుండి చౌటుప్పల్ మండల కేంద్రానికి చేరుకున్నారు.భువనగిరి, పోచంపల్లి, నారాయణపురం, వలిగొండ, రామన్నపేట మండలాల నుండి పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు కేటీఆర్ కు ఘన స్వాగతం పలికారు. కేటీఆర్ సీఎం అంటూ నినాదాలు ఇచ్చారు. స్వాగతం పలికిన నాయకులకు, కార్యకర్తలకు చేతిలో చేయి కలిపి జోష్ పెంచారు. పెద్ద ఎత్తున తరలి వచ్చిన పార్టీ నాయకులను కార్యకర్తలను చూసి కేటీఆర్ ఆనందం వ్యక్తం చేశారు.

# భద్రాద్రిని ధనిక జిల్లాగా తీర్చిదిద్దాలన్నదే లక్ష్యం..

**జిల్లా అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు కొత్తగూడెంలో విస్తృతంగా పర్యటించిన మంత్రి తుమ్మల**

**ప్రజా గొంతుకు (ప్రతినిధి) నవంబర్ 25 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా(**



కొత్తగూడెం) రాష్ట్రంలోనే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను అభివృద్ధి పరంగా ఆదర్శంగా నిలపడమే కాకుండా ధనిక జిల్లాగా తీర్చిదిద్దడమే మా అందరి లక్ష్యమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సోమవారం కొత్తగూడెంలో పర్యటనలో భాగంగా మొదట నందతండా నుంచి వికలాంగుల కాలనీ వరకు నిర్మాణం చేపట్టనున్న బీటీ రోడ్డు పనులకు ఆయన కొత్తగూడెం, భద్రాచలం ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివరావు, తెల్లం వెంకటరావులతో కలిసి ప్రారంభించారు. అనంతరం రూ. 1.50 కోట్లతో కొత్తగూడెంలో నిర్మాణం చేసిన గ్రంథాలయ నూతన భవనాన్ని ప్రారంభించారు. అక్కడ కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో గ్రంథాలయాల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని చెప్పారు. గ్రంథాలయాల్లో ప్రధానంగా సమకాలిక అంశాలకు సంబంధించిన పుస్తకాలతో పాటు గత చరిత్ర తెలిపేలా పోటీ పరీక్షలకు అవసరమయ్యే పుస్తకాలను అందుబాటులో ఉంచడం వల్ల విద్యార్థులు, అభ్యర్థులకు ప్రయోజనం చేకూరుతుందని ఆ దిశగా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. రాష్ట్రంలో ఉన్నటువంటి 600 గ్రంథాలయాలను పునరుద్ధరించాలని వాటిలో అవసరమైన పుస్తకాలతో పాటు ఫర్నిచర్, మౌలిక వసతులను సమకూర్చాల్సిన అవసరం ఉందన్నారు.అన్ని వనరులకు నిలయంగా ఉన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విద్యా రంగానికి ప్రాధాన్యతనిస్తూనే, వైద్యం, రహదారుల ఏర్పాటు వంటి పనులకు పెద్దపీట వేస్తున్నామని చెప్పారు. ఏజెన్సీ జిల్లా అయినందున ప్రత్యేక దృష్టితో గతంలో రెసిడెన్షియల్ పాఠశాలలు, గురుకుల పాఠశాలల ఏర్పాటు కోసం తన వంతు కృషి చేశానని తెలిపారు. గతంలో భద్రాద్రికి అమరావతి నుంచి భద్రాచలం మీదుగా జగదల్పూర్ వరకు జాతీయ రహదారిని ఏర్పాటు చేశామని, మరో జాతీయ రహదారిని కొత్తగూడెం నుంచి ఇల్లందు మీదుగా హైదరాబాద్‌కు త్వరలోనే అందుబాటులోకి తెనున్నట్లు ఆయన పేర్కొన్నారు. పాండురంగాపురం నుంచి సారపాక వరకు రైల్వే లైన్ ఏర్పాటు కోసం కేంద్ర రైల్వే మంత్రిత్వశాఖ దృష్టికి తీసుకెళ్లి ఒత్తిడి తీసుకొస్తున్నామని అది కార్యరూపం దాల్చుతే దక్షిణ అయోధ్య భద్రాచలం నుంచి ఉత్తర భారతదేశానికి అనుసంధానం ఏర్పడే అవకాశం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మామునూరు, ఆదిలాబాద్, కొత్తగూడెంలలో ఎయిర్ పోర్ట్‌ల ఆలోచన చేస్తుందని దీనికి సంబంధించి కొత్తగూడెంలో ఎయిర్ పోర్ట్ నిర్మాణం చేపడితే సింగరేణి, బీటీపీఎస్, నవభారత్, ఐటీసీ,హెవీవాటర్ ప్లాంట్ వంటి పరిశ్రమలు అధికంగా ఉన్న ఈ ప్రాంతంలో ఎక్కువ ప్రయోజనాలు చేకూరుతాయన్నారు. దీని విషయంలో స్థల పరిశీలన సంబంధించిన ప్రతిపాదనలను కేంద్రానికి పంపించడం జరిగిందన్నారు. అదేవిధంగా పోలవరం పూర్తయితే నావిగేషన్ విభాగంలోనూ ప్రత్యేక చర్యలు తీసుకుంటామని,గోదావరిని నౌకాయానికి ఉపయోగించుకున్నట్లయితే అతి తక్కువ ధరలకే ట్రాన్స్పోర్ట్ సౌకర్యం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. కొత్తగూడెం బైపాస్ రోడ్డు విషయంలో కొంత గ్యాప్ ఏర్పడిందని, రోడ్లు భవనాలశాఖ మంత్రితో మాట్లాడుతానని చెప్పారు. కొత్తగూడెం రింగురోడ్డు కోసం రూ. 400 కోట్ల మంజూరు చేపించామని దానికి కూడా డిపిఆర్ పూర్తి చేసి టెండర్లకు వెళ్లాలని ఆదేశించినట్లు మంత్రి చెప్పారు. రైతులు ఇతర పంటలు వేయడం ద్వారా ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో వాటి నుంచి బయట పడాలంటే తప్పకుండా ఆయిల్ ఫామ్ పంటను ఎంచుకోవాలని సూచించినట్లు చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రంలోనే జిల్లాలో ఎక్కువ ఆయిల్ ఫామ్ పంటను సాగు చేస్తున్నారని ఈ పంటను సాగు చేస్తున్న రైతులు సుఖసంతోషాలతో ఉన్నారని చెప్పారు. కొత్తగూడెంలో ఆయిల్ ఫామ్ రైతుల కోసం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ ఫర్ ఆయిల్ ఫామ్ ఇనిస్ట్యూషన్ కొత్తగూడెం గరిమెళ్లపాడులో ఏర్పాటు చేయాలనే ఆలోచన చేస్తున్నట్లు ఆయన తెలిపారు. పాల్వంచకు సైతం మరొక బైపాస్ రోడ్డును మంజూరు చేశామని, దానికి కూడా త్వరలో టెండర్లు పిలిచి పనులు చేపడతామన్నారు. కొత్తగూడెంను తప్పకుండా కార్పొరేషన్‌గా ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి కార్యాలయంలో దీనిపై మాట్లాడామని దానిపై సుముఖంగా వ్యక్తం చేసినట్లు మంత్రి తుమ్మల పేర్కొన్నారు. జిల్లాలోని ప్రజాప్రతినిధులు, అధికారుల సహాయ సహకారాలతో జిల్లాను అభివృద్ధిలో అగ్రభాగంలో నిలపాలన్నదే ధ్యేయంగా పనిచేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయాల చైర్మన్ రియాజ్, జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు, అదనపు కలెక్టర్లు వేణుగోపాల్, విద్యాచందన, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, కొత్తగూడెం మున్సిపల్ చైర్మన్ కాపు సీతాలక్ష్మీ, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

## రికవరీ అయిన చరవాణీలు అందజేత...



ప్రజా గొంతుక న్యూస్ పాపన్నపేట:

ఎక్కడైనా సెల్ ఫోన్ పోయినా, చోరీకి గురైన వెంటనే స్థానిక ఠాణాలో తక్షణం ఫిర్యాదు చేయాలని ఎస్సై శ్రీనివాస్ గౌడ్ అన్నారు.ఇటీవల వివిధ ప్రాంతాలలో సెల్ ఫోన్ పోగొట్టుకున్న ముగ్గురు బాధితులకు సీఈఐఆర్ వెబ్ సైట్ ద్వారా రికవరీ చేసినట్లు తెలిపారు.సోమవారం వారికి ఠాణాలో మూడు చరవాణీలు అందజేశారు.సీఈఐఆర్ ద్వారా ఇప్పటి వరకు చాలా ఫోన్లు రికవరీ అయినట్లు పేర్కొన్నారు.ఫోన్ పోయినా వెంటనే స్థానిక ఠాణాలో ఫిర్యాదు చేయాలని సూచించారు.

# 75 ఏళ్ల భారత రాజ్యాంగ దినోత్సవం

**ప్రజా గొంతుక న్యూస్/ వరంగల్ జిల్లా/ ప్రతినిధి:**



రాజ్యాంగంలో పొందుపరిచిన నిబంధనల కన్నా పాలకుల స్వీయ నైతికతే మన దేశ భవిష్యత్తును నిర్దేశిస్తుందని చెప్పిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మాటలను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అంతఃకరణశుద్ధితో ఆచరిస్తున్నదని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు శ్రీమతి కొండా సురేఖ గారు అన్నారు. రాజ్యాంగ దినోత్సవం (నవంబర్ 26, జాతీయ న్యాయ దినోత్సవం) సందర్భంగా రాజ్యాంగం రూపకల్పనకు సుదీర్ఘకాలం శ్రమించిన మేధావుల కృషిని మంత్రి సురేఖ స్మరించుకున్నారు. భారత రాజ్యాంగానికి ఆమోదం లభించిన నవంబర్ 26 భారతదేశ ప్రజలందరికీ ఎంతో ప్రత్యేకమైనదని మంత్రి అన్నారు. స్వాతంత్ర్యానంతరం దశ దిశ లేని భారతదేశానికి నూతన రాజ్యాంగంతో జవసత్వాలు సమాకూరి, గొప్పగా పురోగమించిందని అన్నారు. భారత రాజ్యాంగ ముసాయిదా కమిటీ చైర్మన్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మొదలు పలు కమిటీలకు చైర్మన్ లుగా వ్యవహరించిన జవహర్ లాల్ నెహ్రూ, పటేల్, జెబి కృపలాని వంటి వారి సమిష్టి కృషితో రూపొందిన భారత రాజ్యాంగం నేడు ప్రపంచంలోని శక్తివంతమైన రాజ్యాంగాల్లో ఒకటిగా నిలిచిందని మంత్రి పేర్కొన్నారు. రాజ్యాంగ దినోత్సవ స్ఫూర్తితో మన రాజ్యాంగ విలువలు, సిద్ధాంతాలను గౌరవించుకుంటూ, ప్రగతిశీల, శాంతియుత భారతాన్ని ఆవిష్కరించుకునేందుకు ప్రజలంతా ఏకం కావాలని మంత్రి సురేఖ ఆకాంక్షించారు. నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవం, ప్రజాపాలన విజయోత్సవాలను పురస్కరించుకుని, రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల వికాసానికై కాంగ్రెస్ ప్రభుత్వం 'పనుల జాతర'ను నిర్వహిస్తున్నట్లు మంత్రి సురేఖ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా రూ. 2,750 కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు వివరించారు.

## అనుమానస్పద వ్యక్తులు, వస్తువులు కనబడిన వెంటనే పోలీసులకు సమాచారమివ్వాలి

ఏసీపీ గోదావరిఖని ఎం. రమేష్

ప్రజా గొంతుక పెద్దపెల్లి ప్రతినిధి :







సోమవారం సాయంత్రం రామగుండం పోలీస్ కమీషనర్ ఆదేశాలు మేరకు రామగుండం పోలీస్ స్టేషన్ పరిధిలోనీ రామగుండం రైల్వేస్టేషన్ లో గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ ఆధ్వర్యంలో రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్ఐ సంధ్య, స్థానిక పోలీసులు, రైల్వే పోలీసులతో కలిసి రైల్వేస్టేషన్‌లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రయాణికుల బ్యాగులను తనిఖీ చేసి వారి వివరాలను తెలుసుకున్నారు. పార్సిల్ ఆఫీస్, రైల్వేస్టేషన్ ఏరియా తదితర ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. రైల్వేస్టేషన్‌లో ఉన్న అండర్ రైల్వే రూమ్‌లు, డార్మెటరీలు, ప్రైవేట్ రూమ్‌లు, ఆ ప్రదేశంలో ఉన్న హోటళ్లు ను తనిఖీ చేసి వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైల్వే పోలీస్ వారితో మాట్లాడి పాత నేరస్తుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనుమానం ఉంటే వెంటనే రైల్వేపోలీసులు, స్థానిక పోలీసులకు సమాచారమివ్వాలని ఏసీపీ సూచించారు.ఈ కార్యక్రమం గోదావరిఖని వన్ టౌన్ సీఐ ఇంద్రసేన రెడ్డి ఆర్ పి ఎఫ్ సీఐ సురేష్, ఎస్ఐ లు సబ్ డివిజన్ సిబ్బంది పాల్గొన్నారు.

## శివాలయంలో ఘనంగా నాలుగవ సోమవారం ఉసిరి భోజనాలు

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్ జమ్మికుంట పట్టణంలోనీ శివాలయంలో సోమవారం కార్తీక ఉసిరి భోజనాలు శివాలయంలో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు జమ్మికుంట పట్టణంలోని శివాలయంలో ఫస్ట్ అడిషనల్ మెజిస్ట్రేట్ హుజరాబాద్ పద్మ సాయి శ్రీ కార్తీక మాసం చివరి సోమవారం కావడంతో శివాలయంలో అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేణుగోపాల శర్మ తీర్థప్రసాదాలు అందించారు. జమ్మికుంట పట్టణానికి చెందిన అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో ఉసిరి భోజనాలను ఘనంగా నిర్వహించారు అయితు కళావతి, శివ ప్రకాష్, ఉషశ్రీ, సంతోష్, శ్వేతా, హరిశంకర్, కొమురవెల్లి అరుణ, జ్యోతి, సాయిరాం దంపతులు అన్నప్రసాద వితరణ దాతలుగా పాల్గొన్నారు.





## ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం...



ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :ఓదెల మండలంలోని కనగర్తి గ్రామంలో సన్న వడ్లకు 500 బోనస్ పడుతుండడంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు చిత్రపటానికి మండల పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా ప్రేమ్ సాగర్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి అని రైతుల సంక్షేమానికి పెద్దపీట వేసిన ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీని అచ్చేనెల 4 న సీఎం రేవంత్ రెడ్డి పెద్దపల్లికి రాబోతున్నారని సీఎం రాకతో పెద్దపల్లి జిల్లా ముఖచిత్రమే మారబోతుందని అన్నారు అదేవిధంగా ప్రజల కోసం నిరంతరం ఆలోచించే సీఎం రేవంత్ రెడ్డి అని అదేవిధంగా ప్రజలకు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగిన నేనున్నానని ఆదరించి సమస్యను పరిష్కరించేందుకు ముందుకు వస్తున్న నాయకుడు మన ఎమ్మెల్యే విజయ రమణారావు అని అన్నారు నిజంగా విజయ రమణారావు నాయకత్వంలో పనిచేయడం ఎంతో ఆనందంగా ఉందని గ్రామాలలో ప్రతి కార్యకర్త ధైర్యంగా పనిచేస్తున్నాడంటే ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను తూచా తప్పకుండా నెరవేర్చిన నాయకుడు మన విజయ రమణారావు అని అలాంటి వ్యక్తిని గెలిపించుకోవడం మన అదృష్టమని నిరంతరం విజయ రమణారావు వెంట ఉండి సంక్షేమ పథకాలను రైతులకి ప్రజలకి మన గ్రామాల నాయకులు ఉత్సాహంతో ముందుకు పోతున్నారని మరి జరగబోయే ఎన్నికల్లో కూడా ప్రతి ఒక్కరు ఇదే ఉత్సాహంతోటి పనిచేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో సింగిల్ విండోచైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి వైస్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి సదయ్య నాయకులు సొప్పరి రాజయ్య తోపాటు గ్రామంలో ఉన్న నాయకులు రైతులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయం ఎదుట వికలాంగులు ధర్నా



కంగ్టి, నవంబర్ 25, ప్రజా గొంతుక్:- వికలాంగుల పెన్షన్ 6000లకు పెంచాలని, పెండింగ్లో ఉన్న ఆసరా పెన్షన్స్ మంజూరు చేయకుంటే ఉద్యమం ఉధృతం చేస్తామని %చీూ=ణ% రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం అడివయ్య హెచ్చరించారు.

అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని %చీూ=ణ% రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, జిల్లా కలెక్టర్కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అడివయ్య మాట్లాడుతు అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వికలాంగుల పెన్షన్ 6000లకు పెంచుతామని, వృద్ధులు, వితంతువుల పెన్షన్ 4000 లకు పెంచుతామని హామీ నిచ్చినరని, అధికారంలోకి వచ్చి 11నెలలు దాటినా ఎందుకు అమలు చేయడం లేదని అన్నారు.పెన్షన్ పెంచకుండా రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.పెన్షన్ పెంచేందుకు డబ్బులు లేవని చెప్తూనే మరో వైపు కమిషన్ల వచ్చే ప్రాజెక్టులకు లక్షల కోట్లు ఎలా కేటాయిస్తున్నారని అన్నారు.పెన్షన్ పెంపు కోసం 44 లక్షల మంది ఆసరా లబ్ధిదారులు, కొత్త పెన్షన్స్ మంజూరు కోసం 24.85 లక్షల మంది ఎదురుచూస్తున్నారని అన్నారు.వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా కొనసాగిస్తూ గత ప్రభుత్వం జీవో 34 ఇచ్చిందని, దాన్ని ఎందుకు అమలు చేయడం లేదన్నారు. వికలాంగుల సంక్షేమ శాఖను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. 33 జిల్లాలో వికలాంగుల శాఖలో ఉద్యోగులను నియమించాలని డిమాండ్ చేశారు.ఖాళీగాఉన్న వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని,ఉద్యోగ నియామకాల్లో శరీరక వికలాంగుల రోస్టర్ 10 లోపు తగ్గించాలని డిమాండ్ చేశారు.ప్రయివేట్ పరిశ్రమలలోనిరుద్యోగ వికలాంగులకు ఉపాధి అవకాశలు కల్పించాలని డిమాండ్ చేశారు.తీవ్ర వైకాల్యం కలిగిన వికలాంగులకు 25,000 ప్రత్యేక అలావెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టులను గుర్తించి, వాటి భర్తీ కోసం ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.వికలాంగులకు ఉచిత బస్ ప్రయాణం సౌకర్యం ఎందుకు కల్పించడం లేదని ప్రశ్నించారు. వికలాంగుల చట్టాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.జిల్లా కేంద్రాల్లో నిరుద్యోగ వికలాంగులకు స్వయం ఉపాధి కోసం ప్రత్యేక శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఐకేపీ ఆధ్వర్యంలో నడుస్తున్న నైబర్ హుడ్ సెంటర్స్ను బలోపేతం చేసి అందులో పనిచేస్తున్న సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. నామినేటెడ్ పదవుల్లో రిజర్వేషన్ అమలు చేయడానికి అసెంబ్లీలో చట్టం చేయూలని డిమాండ్ చేశారు. వికలాంగుల సంక్షేమనికి బడ్జెట్ లో 5శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు, సదరం సర్టిఫికెట్స్ రిజెక్ట్ అయినా వారికి సర్టిఫికెట్స్ పునరుద్దరించాలని డిమాండ్ చేశారు. 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టంతో పాటు నేషనల్ ట్రస్ట్, నేషనల్ పాలసీ, 2017మెంటల్ హెల్త్ కేర్ చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామి పథకంలో జాబ్ కార్డ్స్ ఇచ్చి 150 రోజులు పని కల్పించాలని డిమాండ్ చేశారు.వికలాంగులతో ప్రత్యేకంగా గ్రూప్ల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ర్యాంపులు నిర్మించాలని డిమాండ్ చేశారు. సదరం క్యాంపు నిర్వహణలో సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. జిల్లా స్థాయిలో 3నెలలకు ఒక్కసారి జరగాల్సిన కో ఆర్డినేషన్ కమిటీ సమావేశం ఎందుకు ఏర్పాటు చేయడం లేదన్నారు. సమస్యలు పరిష్కారం చేయకుంటే ఉద్యమం ఉధృతం చేస్తమాని హెచ్చరించారు.

జిల్లాలో వికలాంగుల సమస్యలు పరిష్కారం చేస్తాం... జిల్లా కలెక్టర్ హామీ

సంగారెడ్డి జిల్లాలోని వికలాంగులు ఎదురుకుంటున్న సమస్యలను పరిష్కారం చేస్తామని జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి హామీ ఇచ్చారు. ప్రయివేట్ పరిశ్రమాల్లో నిరుద్యోగ వికలాంగులకు ఉద్యోగలు కల్పించేందుకు ప్రత్యేకంగా జాబ్ మేళా ఏర్పాటు చేస్తమాని తెలిపారు. వికలాంగులతో ప్రత్యేక గ్రూప్ లు ఏర్పాటు చేస్తామని అన్నారు.వికలాంగుల సంఘాలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు యం బస్వారాజు,, జిల్లా కార్యదర్శి కొనింటి నర్సిములు,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ టి మల్లేశం,కోశాధికారి బుక్క ఇస్మాయిల్, ఉపాధ్యక్షులు, లలిత, రాంచందర్, సహాయ కార్యదర్శులు అశ్వక్, రాజ్ కుమార్, శోభమ్మా, జిల్లా కమిటీ సభ్యులు సంగమేష్, నర్సిములు, బిస్మిల్లా, సత్యనారాయణ, మచ్చేందర్, కృపవరం, కృష్ణ లతో పాటు వివిధ మండలాల వికలాంగులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆపద బాంధవుడిలా ఆర్థిక సహాయాలు

**అందించిన సామాజికవేత్త, కాంగ్రెస్ పార్టీ నాయకుడు పోతుల రాములు యాదవ్**



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంజనగామ జిల్లా ,బచ్చన్నపేట మండలం,పోచన్నపేట గ్రామంలో గత కొన్ని రోజుల క్రితం మృతి చెందిన నూనె నూనె నరసయ్య,ఇంజ చంద్రయ్య ల కుటుంబాలకు ఆర్థిక సహాయంగా ఒక్కొక్క కుటుంబానికి సామాజికవేత్త ,కాంగ్రెస్ పార్టీ నాయకుడు పోతుల రాములు యాదవ్ 5000 వేల రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా ఆ కుటుంబాలను పరామర్శించి, నేనున్నానని ధైర్యాన్ని నింపారు. రానున్న రోజుల్లో ఏ కష్టం వచ్చినా ఆదుకుంటానని తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటికి వచ్చి అడగకుండానే ఆర్థిక సహాయం అందించిన పోతుల రాములు యాదవ్ కు రుణపడి ఉంటామని అన్నారు వారి సహాయాన్ని మరువలేమని తెలియజేశారు. ఈ సందర్భంగా కోక్కలకొండ బాబు ,బుడిగే రామచంద్రం ,ఈర్ల శివరాములు, వస్పరి నర్సింలు, తుప్పతి చంద్రయ్య ,శ్రీపతి అనిల్ ,కే లింగం, రేణిగుంట బాలయ్య ,కిష్టయ్య మంత్రి సిద్ధులు ,నర్మెట్ట బాలరాజు, మామిడి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.